


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

## వరంగల్

ఆదివారం 01 సెప్టెంబర్ 2024

పేజీలు :8

హన్మకొండ - భూపాలపల్లి - ములుగు - మహబూబాబాద్ - జనగాం

## కాంట్రాక్టర్ల కమిషన్‌ల కోసం

# సిసి రోడ్ల నిర్మాణం

**సరేనా ప్రణాళికలు చేయకుండా రోడ్ల నిర్మాణం**

**సరైన డ్రైనేజీ వ్యవస్థను నిర్మించలేకపోవడం అధికారుల అలసత్వానికి కారణం**







**నర్సింహులపేట ఆగస్టు 31 (ప్రజా జ్యోతి)**

మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం ఎస్సీ మాదిగ కాలనీలో సిసి రోడ్ల నిర్మాణం కేవలం కమిషన్ల కోసం అంటే ప్రజల ఆరోపిస్తున్నారు. సరైన డ్రైనేజీ వ్యవస్థ మరియు సరైన ప్రణాళిక బద్ధంగా నిర్మించినటువంటి సిసి రోడ్ల నిర్మాణం వల్ల వర్షాకాలం లో వచ్చే వరదకు నీట మునిగిన ఇండ్లు. శనివారం కురిసిన వాన వల్ల వరద సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక ఇండ్లలోకి చెప్పుకొని రావడంతో ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్న మండల కేంద్రంలోని ఉన్నతాధికారులు మండల అభివృద్ధి అధికారులు ఏమాత్రం కట్టించుకోవడం లేదు పలుమార్లు రాతపూర్వకంగా అభ్యర్థించిన కూడా ఎటువంటి ప్రయోజనం లేకుండా పోయింది అంటున్నారు. ఇప్పటికైనా మేల్కొని సరైన సిసి రోడ్ల నిర్మాణం చేస్తూ సరైన డ్రైనేజీ కాలువలను నిర్మించాలని ప్రజలు కోరుకుంటున్నాను.

## సబ్ రిజిస్టర్ కార్యాలయానికి

# సొంత భవనం నిర్మించరా..?

**కొన్నేళ్లుగా అద్దె భవనాల్లోనే కొనసాగింపు...**

**అద్దె చెల్లిస్తూ ప్రైవేట్ వ్యక్తులకు కొమ్ముకాస్తున్నది ఎవరు..?**

**కేటాయించిన స్థలంలో సబ్ రిజిస్టర్ కార్యాలయం నిర్మించరా..?**




**నర్సంపేట/ప్రజాజ్యోతి**

ప్రభుత్వ స్థలాలు ఉండి కూడా సొంత భవనాలు లేక ప్రైవేటు భవనాలలో ప్రభుత్వ కార్యాలయాలను కొనసాగిస్తూ అద్దెలను లక్షలలో చెల్లిస్తూ ప్రభుత్వ ఖజానాకు భారంగా మారుతున్న సంఘటనలు నర్సంపేట పట్టణంలో జరుగుతున్నాయి. ప్రభుత్వ స్థలాలు ఉండి కూడా నిర్మాణాలు చేపట్టకోలేక ప్రభుత్వానికి నష్టం వస్తున్న ఇప్పటివరకు పాలకులు స్పందించకపోవడంలో విడ్డూరంగా మారింది.ప్రభుత్వాలు మారుతున్న ప్రభుత్వ ఖజానాను ఎలా ఖర్చు చేయకుండా చేసుకోవాలన్న చిన్నపాటి ఆలోచన లేక పాలకులు తమ పాలన సాగించడం జరుగుతుంది. నెలకు లక్షలలో కిరాయిలు చెల్లిస్తూ ప్రభుత్వంపై భారం మోపుతున్నారు. ప్రభుత్వం కేటాయించిన స్థలంలో నిర్మాణం చేపట్టకపోవడం జాప్యం ఏంటి అని నర్సంపేట నియోజకవర్గ ప్రజలు అభిప్రాయపడుతున్నారు.పట్టణంలో సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం గతం గ్రామ పంచాయతీ కార్యాలయం పక్కన నిర్వహించేవారు.2012 లో అక్కడి నుంచి సిద్ధార్థ కళాశాల ఏరియా లో మార్చి నిర్వహిస్తున్నారు.ఈ క్రమంలో 2016 లో అప్పటి తెలంగాణ ప్రభుత్వం నర్సంపేట సబ్ రిజిస్టర్ - మిగతా3లో

## మాధవ్ బాగ్ క్లినిక్ ను ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

**– పంచకర్మ ఆయుర్వేద చికిత్స ద్వారా షుగర్ బీపీ గుండె నొప్పులకు శాశ్వత పరిష్కారం**

హన్మకొండ, ఆగస్ట్31(ప్రజా జ్యోతి): హన్మకొండ రాంనగర్ లో నూతనంగా నిర్మించిన మాధవ్ బాగ్ క్లినిక్ ను కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ శనివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు తంగేడ ప్రేమ్నందరావు, డాక్టర్ సురేష్ జకోటియ, డాక్టర్ కిషన్, డాక్టర్ మహేష్ కుమార్, డాక్టర్ రఘు లు మాట్లాడుతూ షణ్ముఖ ఆయుర్వేద ఆయుర్వేద హెల్త్ కేర్ అనే సంస్థ మాధవ్ బాగ్ అనే ముంబై వారితో ఒప్పందం కుదుర్చుకొని తెలుగు రాష్ట్రాల్లో మొట్టమొదటిసారిగా హనుమకొండ రాంనగర్ లో ఏర్పాటు చేశామని తెలిపారు. పంచకర్మ ఆయుర్వేద చికిత్స ద్వారా షుగరు, బీపీ, గుండె నొప్పులకు శాశ్వత పరిష్కార అందిస్తున్నామని అన్నారు. తెలుగు రాష్ట్రాలలో ఇలాంటి చికిత్స మొదటిసారిగా హన్మకొండలో ప్రారంభిస్తున్నామని తెలిపారు. మాధవ్ బర్గ్ మల్టీడిస్కప్లైనరీ క్రాడిక్ క్లినిక్, హాస్పిటల్ ద్వారా వరంగల్ ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించడంతోపాటు దీర్ఘకాలంగా నయం కాని వ్యాధులను నయం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి,బిజెపి రాష్ట్ర కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి, మాజీ ఎంపీ సీతారాం నాయక్,మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు,ఎర్రబెల్లి ప్రదీప్ రావు, కార్పొరేటర్లు చాడ స్వాతి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి.

## బిజెపి రాష్ట్ర నాయకులు,పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ కర్ర శ్రీనివాస్ రెడ్డి.



రాయపర్తి మండలం ఆగస్టు 31 ప్రజాజ్యోతి. : బీజేపీ రాయపర్తి మండల కార్యవర్గ సమావేశం.భారతీయ జనతా పార్టీ రాయపర్తి మండల శాఖ అద్వర్యం లో స్థానిక బిజెపిపార్టీ కార్యాలయం లో శనివారం మండల అధ్యక్షులు నూనె అనిల్ అధ్యక్షతన సభ్యత్వ నమోదు సమీక్షసమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి,నియోజకవర్గం కన్వీనర్ పూసల శ్రీమాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ సంస్థాగత కార్యక్రమలు మొదలయ్యాయి అని కార్యకర్తలు ఉత్సహంగా పాల్గొని అత్యధికంగా సభ్యత్వ నమోదు చేయించాలని, ఆసియా ఖండం లోనే అతిపెద్ద పార్టీ గా బీజేపీ పార్టీ ఉంది అని దీనినీ ప్రజల లోకి తీసుకెళ్ళి అత్యధికంగా సభ్యత్వలు చేయాలి అని దేశం లో బీజేపీ కార్యకర్తలు ఈ సభ్యత్వ నమోదు తో ఒక పండగ వాతావరణం ఉంటుంది అని మన మండలం లో కూడా మరింత ఉత్సహం తో పని చేయాలి అని అన్నారు. నియోజక వర్గంలోనే రాయపర్తి మండలంలో జనసంఘ్ లో పని చేసిన కుటుంబాలు రాడికల్ నక్షలైట్ల కు ఎదురెల్లి పోరాడిన కుటుంబాలు ఉన్నాయి అని అదే ఆదర్శం తో నూతన ఉతేజం తో కార్యకర్తలు పని చేయాలనీ అన్నారు. స్థానిక ఎన్నికల లో బీజేపీ సత్తా చూపెట్టాలని పిలుపునిచ్చారు. బీజేపీ ప్రభుత్వం పై ప్రజలకు నమ్మకం ఏర్పడింది అని అన్నారు, మోదీ పాలనా సంక్షేమ పథకాలు సామాన్య బీద ప్రజలకు చేరుతున్నాయి అన్నారు. ఈ రాష్ట్రము లో ప్రభుత్వం పై వ్యతిరేకత మొదలైంది అని రాబోయే ఎన్నికలలో అధికారం లో బీజేపీ ప్రభుత్వం వస్తుంది అని ప్రజలలో విశ్వసం ఉంది అని అన్నారు ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా ప్రచార కార్యదర్శి వడ్లకొండ రవి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎనగ?

# రామ్మూర్తి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు



జనగామ జిల్లా ఆగస్టు 31(ప్రజాజ్యోతి):- మండలంలోని పెంబర్తి గ్రామానికి చెందిన సంకటి రామ్మూర్తి ఇటీవల మరణించిన విషయం విధితమే.బాధిత కుటుంబాన్ని శనివారం పెంబర్తి బారాస నాయకులు పరామర్శించారు. బారాస పార్టీ తరఫున బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆపదలో అండగా ఉంటామని హామీ ఇచ్చారు.తక్షణ సహాయంగా మాజీ మార్కెట్ ఛైర్మన్ బాల్దే సిద్దిలింగం ఆదేశాల మేరకు పాశం రాజిరెడ్డి,చిన్నబోయిన రేఖా రాజు,మాచర్ల బాలకృష్ణ,యండి జహీర్,చల్లగురుగుల శ్రీనివాస్ తదితరులు బాధిత కుటుంబ సభ్యులకు రూపాయలు పదివేలు (10000) ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు బారాస నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కిషన్,రమేష్,యాదగిరి,ఎల్లయ్య, ఆత్మకూరి శ్రీనివాస్,పాలిష్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం కౌన్సిలర్ నాగిశెట్టి పద్మప్రసాద్



నర్సంపేట/ప్రజాజ్యోతి : నర్సంపేట మున్సిపాలిటీ పట్టణం లోని పదో వార్డులో గల వివేకానంద కాలనీ కి చెందినటువంటి శాఖాపురం కొమరమ్మ ఆకస్మిక మరణం పొందడంతో దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ తదనంతరం కొమరమ్మ భౌతిక గాయనికి పూలమాలవేసి వారి కుటుంబ సభ్యులు కుమారుడు శాఖ పురం గోపాల్ శాఖ పురం మల్లేశం, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు అర్థిక సాయం అంద చేసిన కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్,ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు ఎదురబోయిన రామస్వామి, నాగిశెట్టి ప్రవీణ్, మామిడాల బిక్షపతి,ఆరెపల్లి బాబు,ఎదురబోయిన నవీన్, పస్తం కృష్ణ, అరెపెల్లి కిరణ్, అయిలోని శ్రీనివాస్, కొల్లూరి లక్ష్మి నారయనా, రాయరాకుల శ్రీనివాస్, గుడి కందుల సదానందం, తది తరులు పాల్గొని సంతాపాం తెలియజేయడం జరిగినది.

# జన విజ్ఞాన వేదిక జిల్లా మహాసభను జయప్రదం చేయండి

## జిల్లా ఉపాధ్యక్షులు చిర్ర యాకాంతం గౌడ్.



కేసముద్రం , ఆగష్టు 31(ప్రజాజ్యోతి): ఆదివారం (నేడు) మహబూబాబాద్ లోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్ లో జరిగే జన విజ్ఞాన వేదిక జిల్లా మహాసభలను సైన్స్ అభిమానులు, జెవివి సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని జిల్లా ఉపాధ్యక్షులు చిర్ర యాకాంతం గౌడ్ ఒక ప్రకటనలో కోరారు. ప్రజల్లో శాస్త్ర విజ్ఞానాన్ని పెంపొందించే దిశగా ప్రజల కోసం సైన్స్, ప్రగతి కోసం సైన్స్ అనే నినాదంతో ముందుకు వెళ్తున్న జనవిజ్ఞాన వేదికకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులు, ప్రొఫెసర్లు, డాక్టర్లు, మేధావులు, విద్యావంతులు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు.

# సబ్సిడీ పథకాలు అందించాలి

## -ఏ వైఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య



చిట్యాల( ప్రజా జ్యోతి ) ఆగస్టు 31 ఎస్సీ ఎస్టీ కులాలకు సబ్సిడీ పథకాలను ప్రవేశపెట్టాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువ జన సంఘం సెకండరీ పూల మల్లయ్య ప్రభుత్వాన్ని కోరారు. శనివారం మండల కేంద్రం లో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం దళితుల సబ్సిడీ పథకాల సవరణలో విఫలమైందని. ఇప్పుడున్న రాష్ట్ర ప్రభుత్వం తిరిగి ఎస్సీ ఎస్టీ సబ్సిడీ రుణాలు అందించి దళితుల ఆర్ధిక భరోసా కు చేయూతన అందించాలని చేయూతన అంది ంచాలనిఈ సందర్భంగా తెలిపారు.

# గాంధీనగర్లో పౌర హక్కుల దినోత్సవం




చిట్యాల( ప్రజా జ్యోతి)ఆగస్టు 31, మండలంలోని జడల పేట శివారు గాంధీనగర్లో శనివారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు కార్యక్రమంలో భాగంగా ఎస్సై శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ కులమత బేదాలు లేకుండా అందరూ సమానమైన భావంతో కలిసి మెలిసి ఉండాలని అన్నారు. ప్రభుత్వ పరంగా దళితులకు సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని ఆర్ ఐ భాస్కర్ల రాజు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# గృహప్రవేశాని కి హాజరైన బి.ఆర్.ఎస్ నాయకులు.



రాయపర్తి మండలం ఆగస్టు 31 ప్రజా జ్యోతి.: రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శనివారం రాయపర్తి మండలం సన్నూర్ గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు పోతుల కొమురుమళ్ళు నూతన గృహప్రవేశం కార్యక్రమం లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ నలామాష సారయ్య, సోషల్ మీడియా అధ్యక్షుడు అశ్రఫ్ పాషా, పార్టీ నాయకులు రాంబాబు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బస్టాండ్ లో కనీస సౌకర్యాలు కల్పించాలి



కేసముద్రం, ఆగష్టు 31(ప్రజాజ్యోతి):కేసముద్రం మండల కేంద్రంలోని బస్టాండులో కనీస సౌకర్యాలు కల్పించాలని సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్,మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ ను సందర్శించి, పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా చొప్పరి శేఖర్, మంద భాస్కర్ మాట్లాడుతూ అనేక సంవత్సరాల తర్వాత మూలాన పడ్డ బస్టాండ్ ను ప్రజల సౌకర్యార్థం పునర్ ప్రారంభించారు కానీ కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయలేదని అన్నారు. బస్టాండ్ ఆవరణం పిచ్చి మొక్కలతో, బురద నీటితో అపరిశుభ్రంగా ఉందని, సంబంధిత అధికారులు బస్టాండ్ ను శుభ్రపరచాలన్నారు. మూత్రశాలలు, మరుగుదొడ్లు లేక మహిళా ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బస్సు కోసం వేచి చూసేందుకు కనీసం కూర్చోవడానికి కుర్చీల సౌకర్యం కూడా లేదన్నారు. బస్సుల రాక పోకలకు సంబంధించిన సమయపాలన సూచిక బోర్డును ఏర్పాటు చేయలేదన్నారు. బస్టాండు పునర్ ప్రారంభించినట్టు విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. బస్టాండ్ ను శుభ్రపరచి సిసి రోడ్డు ఏర్పాటు చేయాలని, సమయ సూచిక బోర్డును ఏర్పాటు చేయాలని, మూత్రశాలలు, మరుగుదొడ్లతో పాటు త్రాగునీరు, కుర్చీల సౌకర్యం కల్పించాలని, అదేవిధంగా క్యాంటీన్ ఏర్పాటుకు కృషి చేయాలని ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు.

## పట్టా బుక్కు ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలి

**ఎలాంటి షరతులు లేకుండా రైతు రుణమాఫీ అమలు చేయాలి**

**కొర్రీలతో రుణమాఫీ సాగదీయడం రైతులను అవమానించే చర్య**

**సంపూర్ణంగా రుణమాఫీ అమలు చేయకపోతే భవిష్యత్తు ఉద్యమాలకు కార్యచరణ చుడుతాం**




నర్సింహులపేట ఆగస్టు 31 (ప్రజా జ్యోతి): ప్రభుత్వం రాష్ట్రంలో 42 లక్షల రైతు కుటుంబాలకి 31 వేల కోట్ల రూపాయలు మంజూరు చేసి ప్రతీ రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పిన వాగ్దానాలు నిలబెట్టుకోవాలని, ఎలాంటి షరతులు లేకుండా అట్టడుగునున్న రైతుకు రుణమాఫీ అందించాలని రైతు రుణమాఫీ రైతు భరోసా సాధించేవరకు రైతాంగం ఐక్య ఉద్యమాలు చేస్తామని సిపిఎం జిల్లా నాయకులు గునిగంటి మోహన కెవిపిఎస్ జిల్లా నాయకులు మందుల యాకుబ్ డిమాండ్ చేశారు శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు.రైతు రుణమాఫీ సంపూర్ణంగా అమలు చేయాలని రైతు భరోసా కల్పించాలని ఎలాంటి షరతులు లేకుండా సంపూర్ణంగా అమలు చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గునిగంటి మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15 నాటికి రాష్ట్రంలోని సన్న చిన్న కారు రైతులందరికీ రుణమాఫీ అమలు చేస్తామని చెప్పినమాట అసంపూర్తిగా అమలు చేసిందన్నారు కేవలం 40 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ అందిందన్నారు ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానల ప్రకారం తన చిత్తశుద్ధిని నిలబెట్టుకోవాలంటే అట్టడుగున ఉన్న రైతుకు రుణమాఫీ అందించాలని, రైతు భరోసా కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు సుమారు 60 శాతం మంది రైతులకు రుణమాఫీ అమలుకాలేదన్నారు ఆ రుణమాఫీ కోసం కొందరికి రుణమాఫీ బ్యాంకులలో పడి అనేకమందికి పడకపోవడంతో గ్రామ సీమలో రైతాంగం తీవ్ర ఆందోళనలో ఉన్నారని చెప్పారు తమకు రుణమాఫీ అమలవుతుందో కాదేమోనని ఆవేదన చెందుతున్నారని ఆయన చెప్పారు .కెవిపిఎస్ నాయకులు యాకూబ్ మాట్లాడుతూమండల కేంద్రంలో 50 శాతం కూడా రుణమాఫీ జరగలేదని ప్రభుత్వంపై రైతులు హసహనంతో ఉన్నారని విమర్శించారు సంబంధిత అధికారుల నిర్లక్ష్యం రైతులకు శాపంగా మారిందని దుయ్యబట్టారు ఆధార్ కార్డు నెంబర్లు రేషన్ కార్డు నెంబర్లు తప్పుగా నమోదు చేయడం వల్ల అనేక మంది రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారుకేంద్రంలో బిజెపి సర్కార్ రైతు మెడలో ఉరితాళ్ళు వేసే విదంగా మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చి దేశ వ్యాప్తంగా వ్యవసాయ రంగాన్ని రైతాంగాన్ని సంక్షోభంలోకి నెట్టిందన్నారు పోరాడి రైతులు చట్టాలు రద్దు చేసుకున్నారని చెప్పారు రైతాంగ వ్యతిరేక విధానాలపై సంఘటితంగా రాజకీయాలకతీతంగా ప్రజలు ఉద్యమించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన వాగ్దానాన్ని చిత్తశుద్ధితో నిలబెట్టుకోవాలన్నారు అట్టడుగు రైతుకు రుణమాఫీ అందేంత వరకు రైతుల పక్షాన పోరాడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సర్వన్ అందె మధు మహేష్ పూర్ణచందర్ జానీ మోతిలాల్ కళ్యాణ్ బద్రు తదితరులు పాల్గొన్నారు.

# పేదల కాలనీలలో మురికి నీరు వరద నీరును తొలగించి మౌలిక సదుపాయాలు కల్పించాలి.

### ఎం సి పి ఐ (యు ) రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ.





నర్సంపేట/ప్రజాజ్యోతి : నర్సంపేట పట్టణంలోని గత రాత్రి నుంచి కురుస్తున్న వర్షాల వల్ల, పేదల కాలనీలోని కారల్ మార్క్స్ కాలనీ ఇండ్లలోకి వరద నీరు మురికి నీరు చేరడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఎంసీపీఐ(యు )రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ పేదల కాలనీలను సందర్శించి, అక్కడ ప్రజలు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వంగల రాగసుధ మాట్లాడుతూ,గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పట్టణ ప్రగతి పేరుతో,పట్టణంలోని వార్డులలో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామన్న పేరుతో సైడ్ కాల్వల నిర్మాణం చేపట్టకుండా, వల్లబ్ నగర్, మల్లంపల్లి రోడ్డు నుంచి వచ్చే వరద నీటినంతటిని కూడా పేదల కారల్ మార్క్స్ కాలనీ వైపుమళ్ళించడం జరిగిందని, అలా మళ్ళిస్తే కాలనీకి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని నగర పంచాయతీ అధికారులను అడ్డుకోవడం జరిగిందని, పైప్ లైన్లు వేసి పైపులైన్ల ద్వారా మురికి నీటిని వరద నీటిని అంతటినీ కూడా పెద్ద కాల్వవైపు మల్లి ఇస్తామని చెప్పేసి నగర పంచాయతీ అధికారులు హామీ ఇచ్చి సంవత్సరాలు గడుస్తున్నదని, వర్షం పడితే చాలు పేదల కాలనీలలోని ఇండ్లలోకి చెరువులను తలపించే విధంగా నీరు చేరుతుందని, ఇంటి నుంచి బయటకు రాకుండా నిత్యావసరాలు కూడా తీసుకొచ్చుకోలేని పరిస్థితిలో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని,ఆవేదన వ్యక్తం చేశారు.అంతేకాదు నర్సంపేట పట్టణంలో కూడా డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక వర్షపు నీరు మొత్తం రోడ్ల పైన ప్రవహిస్తున్న పరిస్థితి నెలకొన్నదని,పలు వార్డులలో ఎక్కడి నీరు అక్కడే నిలిచి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని,ఇది నగర పంచాయతీ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని,స్పష్టంగా తెలుస్తుందని అన్నారు. పేదల కాలనీలలో పేరు గొప్ప ఊరు దిబ్బ లాగా మిషన్ భగీరథనల్లలను వేయడం జరిగిందని, ఇప్పటివరకు ఆ నల్ల కలెక్షన్లు ఇవ్వలేదని, మురికి నీరు, దోమలు,పందుల వల్ల అక్కడున్న ప్రజలు డెంగ్యూ మలేరియా జ్వరాల బారిన పడుతున్నారని,ఇప్పటివరకు కాలనీలలో దోమల నివారణకు దోమల మందు పిచికారి చేయలేదని,వార్డులలో మల్లి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామంటున్న పాలకులకు గాని,నగర పంచాయతీ అధికారులకు గానీ పేదల కాలనీలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ కమిషనర్ పేదల కాలనీలను సందర్శించి వరద నీరును మురికి నీటిని పైప్ లైన్ ల ద్వారా దారి మళ్లించి శాశ్వత పరిష్కారం చూపెట్టాలని, పేద ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, నర్సంపేట పట్టణంలో సైడ్ కాల్వల నిర్మాణం చేయాలని,బ్లీచింగ్ ఫాగింగ్ లాంటి కార్యక్రమాలు చేపట్టాలని, లేనిపక్షంలో ఎం సి పి ఐ( యు ) పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎం సి పి ఐ యు డివిజన్ కమిటీ సభ్యురాలు జన్ను జమున, పార్టీ సభ్యులుసిరిపెల్లి సంపూర్ణ,గణిపాక బిందు,ఈసం పెల్లి కోమల, బాదావత్ లక్ష్మి, జన్ను విమల, కాకి కోమల, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలే గద్దరన్న వారసులు...







**- గద్దరన్న విగ్రహాలను ప్రతి జిల్లాలో ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే**

**- గద్దర్ కుమారుడు గుమ్మడి సూర్య కిరణ్**

హన్మకొండ, ఆగస్ట్31(ప్రజా జ్యోతి): భారతదేశ పీడిత ప్రజల విముక్తి కోసం తుదివరకు పోరాడిన గద్దర్ కు నిజమైన వారసులు పీడిత ప్రజలేనని గద్దర్ కుమారుడు గుమ్మడి సూర్య కిరణ్ అన్నారు. గద్దరన్న విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ చైర్మన్ కొండ్ర నర్సింగరావు అధ్యక్షతన శనివారం హన్మకొండ జిల్లా కేంద్రం ప్రెస్ క్లబ్ లో జరిగిన గద్దరన్న ప్రథమ వర్ధంతిలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతు పీడిత ప్రజల విముక్తి కోసం తుదివరకు త్యాగపూరిత పోరాటం చేసిన గద్దరన్న విగ్రహాలను, స్మృతి కేంద్రాలను ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ప్రజా పాలన కొనసాగిస్తామని చెప్పిన తెలంగాణ ప్రభుత్వంపై ఉందని అన్నారు. గద్దరన్న స్ఫూర్తితో చెట్టు పుట్టతో మమేకమై జీవిస్తున్న ఆదివాసీల రక్షణ కోసం, అణగారిన ప్రజల హక్కుల కోసం ఐక్య పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమకారుడు సంగంరెడ్డి పృథ్వీరాజ్ మాట్లాడుతూ భారతదేశ ప్రజలను, వారి కష్టాలను అర్థం చేసుకున్న మహా నాయకుడు గద్దరన్న అని, పేద ప్రజలకు పెద్ద అండగానున్న గద్దరన్న లేకపోవడం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని అన్నారు. తెలంగాణ నలుమూలల్లో తన ఉద్యమ యాత్ర కొనసాగించిన గద్దర్ అన్న ప్రజలకు ఎక్కడ సమస్య ఉంటే అక్కడ ప్రత్యక్షమై దిక్కులేని ప్రజలకు పెద్ద దిక్కుగా నిలిచిన గుండెనిండా ప్రేమ కలిగిన మహా నాయకుడని అన్నారు. గద్దరన్న ప్రతి మాటలో, ప్రతి అడుగులో, ప్రతి పాటలో పీడిత ప్రజల విముక్తి కోసం సందేశముందని అన్నారు. త్యాగానికి ప్రతిరూపమైన గద్దరన్న తన భార్య, బిడ్డ, కొడుకు గురించి ఆలోచన చేయకుండా ప్రజల కోసమే పని చేసి అమరజీవిగా నిలిచారని అన్నారు.ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ మాట్లాడుతూ పుట్టుక, చావు తనది బతుకంతా ప్రజల పక్షాన నిలబడి కలబడి పోరాటం చేసిన గద్దర్ చరిత్రను వివరంగా నమోదు చేసి ప్రజలకు అందివ్వాలని అన్నారు. వరంగల్ కేంద్రంగా జరిగిన ఎన్నో ఉద్యమాల్లో పాల్గొన్న గద్దరన్న స్మృతి కోసం బాగంగా వరంగల్ లో రెండు ఎకరాల్లో గద్దరన్న స్మృతి వనం, కమ్యూనిటీ హాల్ నిర్మించాలని వరంగల్ జిల్లా ఎమ్మెల్యే, మంత్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విముక్త చిరుతల కక్షి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జిలుకర శ్రీనివాస్,ఆల్ ఇండియా ఒబిసి జాక్ నాయకులు సాయిని నరేందర్, గద్దరన్న కోడలు సరిత, గద్దరన్న సహచరుడు సి ఎల్ యాదగిరి, వివిధ సంఘాల నాయకులు సుంకరి భిక్షపతి, పటేల్ వనజక్క, సోమ రామమూర్తి, సాయిని నరేందర్, నున్న అప్పారావు, తాడిశెట్టి క్రాంతి కుమార్, మచ్చ దేవేందర్, బండి మొగిలి, చింతకింది కుమారస్వామి, నలిగింటి చంద్రమౌళి, సాగర్, సింగారపు అరుణ, వెంగళ్ రెడ్డి, రాంబ్రహ్మం, మన్నె బాబురావు, గాజుల గోవర్ధన్, చుంచు రాజేందర్, దూడల సాంబయ్య, కేడేల ప్రసాద్, మదుపాక ఎల్లయ్య, ఇమాన్యుల్, అశోక్, ఐతం నగేష్, గద్దం శరత్, రాజ్ మహ్మద్, సద్గుణ, నీలిమ, తెలంగాణ కొమురయ్య, బుంగ జ్యోతి, నర్సింగరావు, నేదునూరి రాజమౌళి, డాక్టర్ ఎదులాపురం తిరుపతి, న్యాయవాదులు పులి సత్యనారాయణ, కూనూరు రంజిత్ గౌడ్, రాచకొండ ప్రవీణ్, గురిమిల్ల రాజు, కుమార్, చింత నిఖిల్ కుమార్, వెంకట్రాజం, ఎగ్గడి సుందర్ రామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లాపూర్ లో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే నాగరాజు



హన్మకొండ, ఆగస్ట్31( ప్రజా జ్యోతి): గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65వ డివిజన్ పరిధిలోని ఎల్లాపూర్ గ్రామంలో గ్రామ బొడ్రాయి 10వ వార్షికోత్సవం సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ పీహెచ్సి భవనం కోసం హెల్త్ కేర్ సెంటర్ సిబ్బంది అడుగగా త్వరితగతిన భవనం పనులు పూర్తి చేపిస్తానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో హసన్ పర్తి మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగెళ్లపల్లి తిరుపతి గౌడ్, డివిజన్ అధ్యక్షుడు అయ్యాల రాంరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వీసం సురేందర్ రెడ్డి 66వ డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్, ఎర్రగుట్ట గుట్ట డైరెక్టర్ ఆరెల్లి వెంకటస్వామి, గ్రామ పార్టీ అధ్యక్షుడు నేదునూరి సునీల్, డివిజన్, మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంజయ్య మృతదేహానికి నివాళులర్పించిన పోరెడ్డి మల్లారెడ్డి



లింగాల గణపురం ఆగస్టు 31 (ప్రజాజ్యోతి ):-మండలంలోని కొత్తపెల్లి గ్రామానికి చెందిన మంతెన అంజయ్య ఇటీవల అనారోగ్యానికి గురై మరణించిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దీప్తి గ్రూప్ ఆఫ్ చైర్మన్ పోరెడ్డి మల్లారెడ్డి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సీనియర్ కార్యకర్త పార్టీ చాలా కష్టపడ్డాడని వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటూ ఆదుకుంటామని తెలియజేశారు. వారి వెంట అంబటి చొక్కా రెడ్డి, ఫిషర్ మాన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్టల రాజు, కిష్టయ్య ,శేఖర్ నాయకులు తదితరులు ఉన్నారు

## ఆదివాసీ విద్యార్థులకు వసతి గృహం ఏర్పాటు చేయాలి.




వెంకటాపురం ఆగస్టు 31 (ప్రజాజ్యోతి) : ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో నూతనంగా మంజూరైన జూనియర్ కళాశాలలో చదువుతున్న ఆదివాసి విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కల్పించాలని శనివారం గొండ్వాన సంక్షేమ పరిషత్ తెలుగు ఉభయ రాష్ట్రాల కన్వీనర్ సోంది.వీరయ్య మండల తాహశీల్దార్ లక్ష్మి రాజయ్యకు ఆ సంఘం ఆధ్వర్యం లో వినతి పత్రం అందించారు .మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాల,ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా సోంది.వీరయ్య మాట్లాడుతూ.. వెంకటాపురం తాలూకా ఎంతో చరిత్ర కలిగిన ప్రాంతమని, బ్రిటీష్ పాలన జరిగిన సమయంలో ఆదివాసులు బ్రిటీష్ ప్రభుత్వంతో జరిగిన యుద్ధంలో ఆదివాసులు విజయం సాధించిన విషయం ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.అలాంటి చరిత్ర కలిగిన వెంకటాపురం మండల కేంద్రానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్ని రోజులు రాకపోవడానికి అగ్రవర్ణాల రాజకీయ పార్టీ నాయకులదని ఆయన తెలియజేశారు.నేటి మా ఆదివాసి సంఘాల ఉద్యమ పోరాట ఫలితంగానే జూనియర్ కళాశాల వచ్చిందని కళాశాల మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలను తెలిపారు.మండల కేంద్రంలో ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు వసతి గృహం సౌకర్యం లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని,పాతదే అయినా దృఢంగా ఉన్న సబ్ జైలు భవనాన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలకి తాత్కాలికంగా విద్యార్థులకు వసతి గృహంగా నియమించాలని,తాహశీల్దార్ లక్ష్మిరాజయ్య ప్రభుత్వ దృష్టికి చేరాల చూడాలని కోరారు.ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి విద్యార్థులు చదువు వైపు అడుగులు వేస్తున్నారని,అన్నిరంగంలో ఆదివాసులు అభివృద్ధి చెందుతుంటే ఈ భూర్జువ రాజకీయ పార్టీల జండాలు మోస్తూ,ఆదివాసి విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారని అన్నారు.ఆదివాసి యువత మేల్కొని చదువు వైపు తమ దృష్టిని సారించాలని రాజకీయ పార్టీలను దూరంగా ఉంచి అభివృద్ధి మార్గం వైపు వెళ్లాలని ఆయన సూచించారు.ప్రభుత్వం ఈ సమస్యపై వెంటనే స్పందించి ఆదివాసి పేద విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కల్పించాలని కోరారు.వాజేడు మండలం ఇప్పగూడెం గ్రామానికి చెందిన యువకుడు అంతర్జాతీయ బరువుల పోటీలో విజేత నిలిచిన మొడెం.వంశీకి,గొండ్వాన సంక్షేమ పరిషత్ సంఘం తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అలాగే ఆదివాసి చట్టాలు,హక్కుల పరిరక్షణకై ఉద్యమించే సమయం ఆసన్నమైందని ప్రతి ఒక్క ఆదివాసి విద్యార్థులు ఉద్యమించి మన ఏజెన్సీ చట్టాలు కాపాడుకునే దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిఎస్పి రాష్ట్ర కార్యదర్శి పూనెం.సాయి, ములుగు జిల్లా అధ్యక్షులు రేగ. గణేష్ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే నాయిని



హన్మకొండ, ఆగస్ట్31(ప్రజా జ్యోతి): హైదరాబాద్ డాక్టర్ బి.ఆర్ అంబెద్కర్ సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్రెడ్డిని నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలు పట్ల ముఖ్యమంత్రి ఆరాతీశారు. ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని కోరారు. కాళోజీ కళాక్షేత్రం, నాయిమ్ నగర్ బ్రిడ్జి నిర్మాణ పనుల పురోగతిని అడిగిన ముఖ్యమంత్రి కి ఎమ్మెల్యే పురోగతి వివరించారు. ఈ సందర్భంలో హనుమకొండ వాస్తవ్యులు డాక్టర్. తిరుణహరి శేషు ప్రభుత్వ పనితీరు, విధివిధానాల రూపకల్పనలో ఉన్న ముఖ్య అంశాల పై 34ఆర్టికల్స్ తో రాసిన "కృషివలుడు" పుస్తకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందించారు.

## రైతులకు సరిపడు యూరియా బస్తాలు పి.ఎ.సి.ఎస్ లో అందుబాటులో ఉన్నాయి.



పి.ఎ.సి.ఎస్. చైర్మన్ రామచంద్ర రెడ్డి.

రాయపర్తి మండలం ఆగస్టు 31 ప్రజా జ్యోతి.:రాయపర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘములో రైతులకు సరిపోను యురియా బస్తాలు అందుబాటులో ఉన్నాయని , ఎవరు ఆందోళన చెందవద్దని, గ్రామాల వారీగా వచ్చి రైతులు తీసుకెళ్ల వచ్చునని, ప్రతి రైతు విధిగా తమ ఆధార్ కార్డు తీసుకుని రావాలని వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ రామచంద్ర రెడ్డి మండల వ్యవసాయ అధికారి వీరభద్రం ప్రకటనలో తెలిపారు. రైతులంతా ఒకసారిగా రావడంతో బస్తాలనివ్వడంలో ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందన్నారు. గ్రామాలుగా వారిగా వచ్చి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## గీత కార్మికుని కుటుంబానికి చెక్కు అందజేసిన విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం గౌడ్



కొడకండ్ల / జనగామ, ఆగస్టు 31 (ప్రజాజ్యోతి) : మండలంలోని రామవరం గ్రామానికి చెందిన గీత కార్మికుడు కునూరు ఐలయ్య ఇటీవల తాటి చెట్టు ఎక్కుతూ ప్రమా దవశాత్తు జారిపడి మృతిచెందగా తక్షణ సహాయం కింద టాడి కార్పొరేషన్ నుండి విడుదలైన 25 వేల రూపాయల చెక్కును ఐలయ్య కుమారుడు సాయికుమార్ కు రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కారదర్శి బుర్ర వెంకటేశం గౌడ్ ఐఏఎస్ శనివారం అందజేశారు , ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్, గౌడ ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి వెంకన్న గౌడ్, సీనియర్ జర్నలిస్టు బాల్నే వెంకటేష్ గౌడ్, గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి.

విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహి స్తే చర్యలు తప్పవు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి.

విద్యార్థులను ఉత్తమ ఫలితాలు వచ్చేలా తీర్చిదిద్దాలి.








రాయపర్తి మండలం ఆగస్టు 31 ప్రజా జ్యోతి.:రాయపర్తి మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల%డ% కళాశాలను, శనివారం ఆకస్మికంగా తనిఖీ చేసి,విద్య బోధన,తరగతి గదుల నిర్వహణ, త్రాగునీటి సౌకర్యం, విద్యార్థులకు అందుతున్న భోజన నాణ్యత గురించి సిబ్బందినీ అడిగి తెలుసుకొన్ని , పాఠశాలలోని సదుపాయాలు, చెత్త,మరుగుదొడ్లనిర్వహణ,సీజనల్ జ్వరాలు, తీసుకోవలసిన జాగ్రత్తల పై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకునీ, విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడుతూ సమస్యలు అడిగి తెలుసుకున్న పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే హనుమా%శీ%డ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూవిద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని, విద్యార్థులతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నానని, విద్యార్థుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు, విద్యార్థుల సమస్యలపై సంబంధిత అధికారులను మందలించారు,సీజనల్ వ్యాధుల పట్ల, అంటూ వ్యాధుల పట్ల,జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు, తెలంగాణ ప్రజా ప్రభుత్వం గురుకులాలకు అధిక ప్రాధాన్యమిస్తుందని తెలిపారు. రాజకీయాలకతీతంగా పాఠశాలను నడిపించాలని అంతర్గత కలహాలను వీడాలని అన్నారు. పాఠశాలలో సమస్యలు ఎదురైతే తమ దృష్టికి తీసుకుని రావాలనీ అన్నారు

# తెలుగు విశ్వవిద్యాలయానికి సోమనాథుడి పేరు పెట్టాలని ఎమ్మెల్యే విజ్ఞాపన పత్రం



పాలకుర్తి ఆగస్టు 31( ప్రజా జ్యోతి ) :తెలుగు విశ్వ విద్యాలయానికి ఆది కవి పాల్కురికి సోమనాథుడి పేరు పెట్టాలని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తేవాలని శనివారం మార్గం ఫౌండేషన్, స్టూడెంట్ ఫర్ సేవా ట్రస్ట్ ప్రతినిధులు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి కి విజ్ఞాపన పత్రం అందజేయడం జరిగినది. మేము అందజేసిన వినతి పత్రానికి ఎమ్మెల్యే యశ్వస్విని రెడ్డి, ఝాన్సీ రాజేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించి విశ్వ విద్యాలయ పేరు మార్పు విషయంలో తమ వంతు బాధ్యతగా పాల్కురికి సోమనాథుడి పేరు పెట్టాలని సీఎం దృష్టికి తీసుకెల్లుతనని అన్నారు. విజ్ఞాపన పత్రం అందించిన వారిలో డా. మార్గం లక్ష్మీ నారాయణ, అధ్యక్షులు మార్గం సాయి సందీప్ తేజ, తొర్రూరు మాజీ వైస్ ఎంపీపీ ఎట్టే శ్యామ్ సుందర్ రెడ్డి, బిజ్జాల సోమన్న, యాకయ్య తదితరులు ఉన్నారు.

# ఆపదలో ఉన్న స్నేహితుడికి ఆర్థికసహాయం



తొర్రూరు,ఆగస్ట్31(ప్రజాజ్యోతి) : తొర్రూరు డివిజన్ కేంద్రానికి చెందిన ఎండి అయుబ్ అనే యువకుడు అనారోగ్యంతో బాధపడుతుండడంతో విషయం తెలుసుకున్న అతని 2003-2004 బ్యాచ్ పదవ తరగతి మిత్రులు అందరూ కలిసి తమ స్నేహితడైన అయుబ్ కు ఓదార్పుతో పాటు ధైర్యం చెప్పి అందరూ కలిసి తమవంతుగా 10,200/- రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ విషయం లో అయిన తాము స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆదుకుంటామని అయుబ్ కు గ ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కొండ యాకన్న గౌడ్, గట్ల భరత్, గుంటుక వెంకటేష్, బాషిపంగు కృష్ణ, జెట్టి శ్రీనివాస్, గంధం శంకర్, పెద్దగాని నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయాంలోనే అత్యంత అవినీతి

- చిల్లర మాటలు మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు
- ప్రాజెక్టులపై అవగాహన ఉన్న కడియం శ్రీహరి మంత్రులతో ఎందుకు మాట్లాడలేదు
- మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

హన్మకొండ, ఆగస్ట్31(ప్రజా జ్యోతి): కాంగ్రెస్ హయం లోనే అత్యంత అవినీతి జరిగిందని బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. హన్మకొండ బాలసముద్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ కాంగ్రెస్ మంత్రుల బృందం శుక్రవారం రోజున దేవాదుల ప్రాజెక్టును సందర్శించిన సందర్భంగా వారు ప్రాజెక్టుపై ఎటువంటి అధ్యయనం చేయకుండా చిల్లర మాటలు, చిల్లర చేష్టలు చేస్తూ ఉన్నారని అన్నారు. సమైక్య రాష్ట్రంలో వ్యవసాయం దండగా అయితే కేసీఆర్ ప్రభుత్వంలో వ్యవసాయ పండుగలా చేశాడని అన్నారు.అనేక ప్రాజెక్టులు, చెరువులను నీళ్లు నింపి ఆరున్నర లక్షల ఎకరాలకు దేవాదుల ద్వారా నీటిని అందించాడని అన్నారు. ప్రాజెక్టుల నిర్మాణంలోనూ,ప్రతి విషయంలోనూ తెలంగాణకు అన్యాయం జరి గిందని అప్పటి ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి అన్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. త్యాగాల పునాదులపై ఏర్పడినటువంటి తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని అన్నారు.2003 ఎన్నికల్లో హడావిడిగా తెలంగాణ రాష్ట్రంలో హుటాహుటిన తాపీ మేస్త్రి,అందరినీ ఒకే హెలికాప్టర్ లో తీసుకొని వచ్చి అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పునాది వేయించాడని, అప్పటినుండి 2014 వరకు ఎటువంటి పనులు జరగలేదని అన్నారు.2008లో ప్రాజెక్టుకు నాలుగువేల కోట్లు ఉంటే కాంగ్రెస్ హయాంలో 10,000 కోట్లకు పెంచి అవినీతికి పాల్పడ్డారని ఎద్దేవా చేశారు. అప్పటి టిడిపి, మొన్నటి బిఆర్ఎస్, ఇప్పటి కాంగ్రెస్ లో కడియం శ్రీహరి ఉండి, కెసిఆర్ అపర భగీరథుడని ఒక కోటి 20 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించినటువంటి ఘనత కేసిఆర్ కు దక్కుతుందని కడియం శ్రీహరి అన్నారని తెలిపారు. అంతేకాకుండా రూ.2100 కోట్లతో 2017 లో శంకుస్థాపన చేసి 2022లో పూర్తి చేస్తామని చెప్పడం జరిగిందని తెలిపారు. 100 టీ ఎం సి ల నీటిని దేవాదులకు కేటాయించడం హర్షనీయమని,ఉమ్మడి వరంగల్ జిల్లాలో 12 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని కడియం శ్రీహరి అన్నారని ఆ విషయాన్ని మీడియా ముఖంగా తను మాట్లాడిన వీడియోను చూ పించారు. మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య మాట్లాడుతూ వ్యవ సాయం రంగం మీద, వ్యవసాయం మీద ఎటువంటి అవగాహన లేని కా ంగ్రెస్ మంత్రులు మాట్లాడడం స రి కాదన్నారు. అనేక ప్రాజెక్టుల తో స స్యశ్యామలం చేసి, పంజాబ్, హర్యానా రాష్ట్రల వలె మూడు కోట్ల మెట్రిక్ టన్నుల వ్యవసాయ ధాన్యాన్ని తెలంగాణ ప్రభుత్వం,కేసిఆర్ ఆధ్వర్యంలో రైతులు పండించడం జరిగిందని అన్నారు. అప్పటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలోని ప్రాజెక్టులను రీ డిజైన్ చేసి ప్రతి ఎకరాకు నీళ్లు అందించే దిశగా ప్రయత్నం చేశారని అన్నారు. రైతుల కోసం ప్రవేశపెట్టినటువంటి రైతుబంధు, రైతు బీమా, 24 గంటల కరెంటు ఐక్యరాజ్యసమితి అబి .నందించిందని ఈ సందర్భంగా తెలిపారు. కడియం శ్రీహరి మరియు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సిగ్గు,శరం లేకుండా అవగాహన లేకుండా మాట్లాడుతుండడం సిగ్గుచేటని అన్నారు. మా ప్రభుత్వ హాయంలో ఇరిగేషన్ మీద ఏప్రిల్, మే నెలల్లోనే రివ్యూ చేసేవాళ్లమని, ఒక పంట అయి పోయినా కూడా ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ వాళ్లు చేయలేదని అన్నారు. కాంగ్రెస్ వచ్చింది..కరువు వచ్చింది అని అన్నారు. కడియం శ్రీహరి ఏ గొండకు ఆ గొడుగు పడతాడని,2003లో దేవాదుల ప్రాజెక్టు నిర్మాణం లేట్ అవుతుందనే ఉద్దేశంతో 2003లోనే పిండాలు పెట్టానని, ఆ తరువా త ఇరివేషన్ ప్రాజెక్టు గేట్లు ఎత్తడానికి అప్పటి మంత్రి వస్తే తాలాన్ని తీసుకొని చెరువులో పడేసాడని అన్నారు.కడియం శ్రీహరి తన వ్యక్తిగత ప్రయోజనాల కోసం చంద్రబాబుకు,కేసిఆర్ కు వెన్నుపోటు పొడిచారని, ఇప్పుడు కాంగ్రెస్ పంచన చేరాడని అన్నారు.నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ శుక్రవారం న సగం క్యాబినెట్ దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ పై ఏమాత్రం అవగాహన లేకుండా మాట్లాడారని నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. కెసిఆర్ ప్రభుత్వ హాయంలో దేవాదుల ప్రాజెక్టును 90 శాతం పూర్తిచేసిన ప్రాజెక్టుపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సరికాదన్నారు.ఎస్సారెస్పీ పనితో పాటు జలయజ్ఞం డబ్బులను కూడా కాంగ్రెస్ పార్టీ దొంగల వలె కాంట్రాక్టర్లకు అప్పగించిందని, కెసిఆర్ ప్రభుత్వం వాటిని రద్దుచేసి తిరిగి రీ టెండర్ ను పిలిపించి ప్రాజెక్టులను పూర్తి చేసినటువంటి ఘనత బి ఆర్ ఎస్ పార్టీదే అన్నారు.గతంలో ఏ విధంగా ఉంది ఇప్పుడు ఏ విధంగా ఉంది.గ్రౌండ్ వాటర్ ఏవిధంగా పెరిగింది అనేటువంటిది ప్రజలందరూ కూడా గమనిస్తున్నారని అన్నారు. ఉత్తంకుమార్ రెడ్డి అప్పుడు మంత్రిగా పనిచేసి వందల కోట్లు దోచుకున్నాడని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా సివిల్ సప్లై లో కొన్ని వందల కోట్ల కుంభకోణంను మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చేశాడని అన్నారు.తనకు జైలు తప్పదని,కెసిఆర్ ను తిడితే కుంభకోణం దాగదని అన్నారు. మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ మాట్లాడుతూ ప్రజాపాలన అంటే ప్రజలకు అందుబాటులో ఉండాలని కానీ కాంగ్రెస్ పాలన లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇది ప్రజా పాలన కాదని, ప్రజలను హింసించే పాలనా అని అన్నారు. రైతులకు ఇచ్చినటువంటి మాటను కూడా నిలబెట్టుకోలేక అసహనం వ్యక్తం చేస్తూ రైతుల పై కక్ష చూపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, మాజీ జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ జనార్దన్ గౌడ్, కోఆర్డినేటర్ పులి రజనీకాంత్, హసన్పర్తి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు బండి రజనీ కుమార్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు నయీమ్, మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, శ్రవణ్ కుమార్,విజిలెన్స్ కమిటీ మాజీ సభ్యులు పోలేపల్లి రామ్మూర్తి,పదవ డివిజన్ అధ్యక్షులు ఖలీల్, 29వ డివిజన్ అధ్యక్షులు సదాంత్, రవీందర్ రావు, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.



# బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయుడు బాలాజీ నాయక్ ను సన్మానించిన గ్రామస్తులు...




గూడూరు ఆగస్ట్31(ప్రజాజ్యోతి) : ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమేనని పాఠశాల చైర్మన్ కేదాసి అశోక్ అన్నారు. శనివారం రోజున గూడూరు మండలం సీతానగరం గ్రామపంచాయతీ పరిధిలోని కొమ్ములవంచ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గత తొమ్మిది సంవత్సరాలుగా పనిచేస్తున్న ఉపాధ్యాయుడు బానోతు బాలాజీ నాయక్ వేరే పాఠశా లకు బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయుడు బాలాజీ నాయక్ పాఠశాలలో పనిచేస్తూ విద్యా ర్థులకు ఓనమాలు మంచి విద్య బుద్దులు నేర్పి ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దే సంఖ్యను పెం చుకుంటూ మంచి పేరు ప్రఖ్యాతి గాంచి గ్రామంలో మంచి పేరు తీర్చిదిదుతు విద్యా ర్థులను ఉన్నత విద్యను అందిస్తూ తీర్చిది ద్దుతున్నారు అని కేదాశి అశోక్ అన్నారు ఆయ న సేవలను అక్కడి ఉన్నటువంటి గ్రామస్తులు బాలాజీ ఉపాధ్యాయుడు బదిలీపై వెళుతున్న సందర్భంగా గ్రామ ప్రజలు సన్మానంతో సన్మానించి ఘనంగా సాగ పంపారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు గ్రామ పెద్దలు వెంకన్న పాఠశాల చైర్మన్ కేదార్ అశోక్ వివో అధ్యక్షురాలు ఆకుల కౌసల్య పాల్గొన్నారు.

# వర్షానికి కూలిపోయిన ఇల్లు.



వెంకటాపురం ఆగస్టు 31 (ప్రజాజ్యోతి) :ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని ముర్రవానిగూడెం గ్రామంలో శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి ఇళ్లు కూలిపోయింది. సంగరాజు.బక్కయ్య,మల్లమ్మ తల్లి, కొడుకులు నివాసం ఉంటున్నారు.ఇళ్లు కూలిపోయిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది.సమాచారం మేరకు ఆదివారం రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లయ్య సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు.తల దాచుకునే గూడు కూలిపోవడంతో ఆ కుటుంబీకులు కన్నీరు మున్నీరుగా విలపించారు.కడు పేద కుటుంబీకులైన వారు ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయించాలని ఈ సందర్భంగా అధికారులను కోరారు.రెక్కల కష్టం పైనే ఆధారపడి జీవనం సాగిస్తున్న ఆ కుటుంబానికి తహసిల్దార్ కార్యాలయం నుండి తక్షణ సహాయం కింద 5వేల రూపాయలు అందించనున్నట్టు తెలిపారు.సేకరించిన నివేదికను పై అధికారులకు పంపనున్నట్లు చెప్పారు.

# జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడిగా దార్ల భాస్కర్



ఇనుగుర్తి ఆగష్టు 31 (ప్రజా జ్యోతి):జన విజ్ఞాన వేదిక (జేవీవీ) ఇనుగుర్తి మండల కమిటీని మండల కేంద్రంలోని స్థానిక వద్దిరాజు మెమోరియల్ పార్క్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధ్యక్షుడు చిర్ర యాకాంతం గౌడ్ హాజరు కాగా వారి అధ్యక్షతన నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల అధ్యక్షుడిగా దార్ల భాస్కర్,గౌరవ అధ్యక్షులుగా చిన్నాల కట్టయ్య,గంజి వీరేటందర్ రెడ్డి ,ఉపాధ్యక్షులుగా అన్నం యాకయ్య,మల్లం అజయ్,ఆది చందు,ప్రధాన కార్యదర్శి గా పొన్నం కవిత,సహాయ కార్యదర్శులుగా కుంభం మహేందర్ రెడ్డి,బానోత్ మోహన్ నాయక్,ఎం.ప్రవీణ్ కుమార్,కోశాధికారిగా చిన్నాల ప్రశాంత్,చెకుమఖి కన్వీనర్,వెనన గండ్ల చంద్రమోహన్,సమతా కన్వీనర్ గా సామల స్వప్న,మీడియా కన్వీనర్ గా గుండ్ల సునీల్,హెల్త్ కన్వీనర్ గా బూర రజినీకాంత్, గౌరవ సలహాదారులుగా,కూటికంటి మధు, పంజాల వాసుదేవ్,ఎలమద్రి ప్రభాకర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు చిర్ర యాకాంతం గౌడ్ ప్రకటించారు.

# భారీ వర్షానికి ఇళ్ళలోకి చేరిన వరద



తొర్రూరు , ఆగస్ట్ 31 ( ప్రజా జ్యోతి ) : శనివారం తెల్లవారు జామునుండి ఎడతెరిపి లేకుండా విస్తరంగా కురుస్తున్న వర్షాలతో తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో పద్మశాలిబజారు, చెరువు కట్ట బజారులలో మురుగు కాలువలు నిండి ఇళ్లల్లోకి వాననీళ్లు చేరాయి. ఒక గంట సేపు కురిసిన వానకే ఇలా అయితే వర్షాకాలంలో వర్షపు నీటితో ఎన్ని ఇబ్బందులు పడుతున్నామో అర్థం చేసుకోవచ్చని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో మాజీ మంత్రి దయాకర్ రావు మున్సిపాలిటీలోని ప్రతి వార్డుకు కోటి రూపాయలు మంజూరు చేసి సిసి రోడ్లు , సైడు కాలువలు నిర్మాణం కోసం పనులు చేస్తున్న క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పనులను నిలిపివేయడం వల్ల పనులు మధ్యలో నిలిచిపోయాయి. గత ప్రభుత్వంలో వచ్చిన నిధులు తప్ప ఈ ప్రభుత్వంలో నిధులు రాలేదని, వచ్చిన నిధులతో పనులు పూర్తి చేయకుండా మధ్యలో ఆ పనులను ఆపడంతో కురుస్తున్న వర్షాలకు నీరు నిల్వ ఉండి ఇండ్లలోకి ప్రవేశించడంతో ఇంట్లో ఉన్న సామాగ్రితో పాటు బియ్యం బట్టలు ఇతర వస్తువులు తడిసి ముద్ద అయిపోయాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. మురుగు కాలువలు ఏర్పాటు చేయడంతో పాటు సిసి రోడ్లు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# కోదండ రామాలయం సేవా కమిటీ ఆధ్వర్యంలో వినికిడి మిషన్ పంపిణీ

గంగారం ఆగస్టు 31 (ప్రజా జ్యోతి) : మహబూబాబాద్ జిల్లా గంగారం మండల కోమట్లగూడెంలోని శ్రీ కోదండ రామాలయం సేవ కమిటి చైర్మన్ శ్రీ సైపా సురేష్ ఆదేశాలతో జంగాలపల్లి వాస్తవ్యులు శ్రీ భూక్యా భిక్షపతి కొన్ని సంవత్సరాల నుండి వినికిడి లోపంతో బాధపడుతుండగా శివరాం నాయక్ గమనించి శ్రీ కోదండ రామాలయం సేవ కమిటి చైర్మన్ గౌరవ నియులు శ్రీ సైపా సురేష్ వైస్ చైర్మన్ ప్రతాపన శ్రీకాంత్ సమాచారం ఇవ్వగా తక్షణమే స్పందించి వినికిడి మిషన్ పంపించారు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మిషన్ అందజేశారు ఈ



కార్యక్రమంలో గ్రామ పెద్దలు లక్ష్మ నాయక్ సర్పంచ్ బాలకృష్ణ శంకర్ దేవేందర్ ఇటుక అన్ దేవేందర్ రవి పాండ్య తదితరులు పాల్గొన్నారు

# వైద్య ఆరోగ్యశాఖ నిబంధనల మేరకే మందుల విక్రయాలు చేపట్టాలి.

## డిప్యూటీ డి.ఎం.అండ్. హెచ్వో గోపాలరావు.

రాయపర్తి మండలం ఆగస్టు 31 ప్రజా జ్యోతి.: వైద్య ఆరోగ్యశాఖ నిబంధనల మేరకే మందుల విక్రయాలు జరపాలని, నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తప్పవని డిప్యూటీ డిఎం.అండ్ .హెచ్వో. గోపాల్ రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పలు మెడికలు షాపులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సంస్కృతి మెడికల్ హాల్ వెంకటేశ్వర మెడికల్ స్టోర్స్ శ్రీనివాస మందుల షాపులను దుకాణాలలోని స్టాకులను పరిశీలించారు.మెడికల్ షాపు లైసెన్సులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన మందులు అందజేయాలని కమిషన్లకు కక్కుర్తి పడి నాసిరకపు మందులను విక్రయిస్తే చర్యలు తప్పవు అని అన్నారు. వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని, మెడికల్ షాపుల్లో విదిగా ఫార్మసిస్టులె ఉండాలని,ఫార్మశిస్ట్ లేకుండా మందుల షాపుల నిర్వహణ చట్ట రీత్యా నేరమని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఎం .అండ్. హెచ్ ఓ ఆఫీసు మాస్ మీడియా అధికారి



ఈదురు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు విశ్వవిద్యాలయానికి ఆది కవి పాల్కురికి సోమనాథుడి పేరు



## పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి లకు మార్గం ఫౌండేషన్ % స్టూడెంట్ ఫర్ సేవా ట్రస్ట్ ల విజ్ఞాపన సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళతానని సానుకూలంగా స్పందించిన ఎంఎల్ఏ

పాలకుర్తి, ఆగస్టు 31(ప్రజాజ్యోతి):-తెలుగు విశ్వవిద్యాలయానికి తెలంగాణ ఆది కవి పాల్కురికి సోమనాథుడి పేరు పెట్టాలని, ఇందుకనుగుణంగా సీఎం రేవంత్ రెడ్డి స్పందించే విధంగా ఆయన దృష్టికి తీసుకెళ్లాలని మార్గం ఫౌండేషన్, స్టూడెంట్ ఫర్ సేవా ట్రస్ట్ ల ప్రతినిధులు ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి ఒక విజ్ఞాపన పత్రం అందించారు.



ఇప్పటికే పాలకుర్తి ప్రాంత ప్రజలు, సాహితీ ప్రముఖులు, సోమనాథ కళా పీఠం వంటి పలు సంస్థలు ఈ మేరకు విజ్ఞప్తులు చేస్తున్న విషయం చెప్పారు. ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. తప్పకుండా సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి ఈ విశ్వ విద్యాలయ పేరు మార్పు విషయంలో తమ వంతు బాధ్యతగా పాల్కురికి సోమనాథుడి ప్రాశస్త్యాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లి, సోమనాథుడు పేరు పెట్టాలని కోరుతాం అన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిని కూడా కలవగా, వారు కూడా సానుకూలంగా స్పందించి సీఎం రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు శనివారం ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి లను ఆయా సేవా సంస్థల ప్రతినిధులు కలిశారు. ఈ సందర్భంగా విజ్ఞాపన పత్రం అందించిన వారిలో ఆయా సంస్థల గౌరవ అధ్యక్షులు డా. మార్గం లక్ష్మీ నారాయణ, అధ్యక్షులు మార్గం సాయి సందీప్ తేజ, తొర్రూరు మాజీ వైస్ ఎంపీపీ ఎట్టి శ్యామ్ సుందర్ రెడ్డి, బిజ్జాల సోమన్న, యాకయ్య తదితరులు ఉన్నారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించిన సెర్ప్ రాష్ట్ర బృందం

**లోకోస్ తోనే పేద మహిళల డబ్బుకు భద్రత**

**మహిళా సంఘాల్లో దేశమంత ఇ అకౌంటింగ్ విధానం**

**లోకోస్ ట్రాన్సాక్షన్ ను వేగవంతంగా పూర్తి చేయాలి**

**గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) రాష్ట్ర డైరెక్టర్ నవీన్ కుమార్**



వర్ధన్నపేట ఆగష్టు 31(ప్రజా జ్యోతి): గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఐబి డైరెక్టర్ నవీన్ కుమార్ బృందం శుక్ర, శనివారం రెండు రోజులపాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట, వేలేరు మండలాల్లోని ఇల్లంద, కట్ర్యాల, కొత్తపల్లి లేబర్తి, వేలేరు గ్రామాల్లో పర్యటించారు. ఓరుగల్లు మహా సమైక్య ఆధ్వర్యంలో గత వారం రోజులుగా ఎలక్ట్రానిక్ మాస్టర్ ట్రైనర్స్ మహిళా సంఘాల లావాదేవీలను లోకోస్ యాప్ లో నమోదు చేసే ప్రక్రియను పరిశీలించారు. అంతేకాకుండా వరంగల్ జిల్లా డిఆర్డిఎ భవన సముదాయంలో అసంపూర్తిగా నిర్మితమైన ఓరుగల్లు మహా సమైక్య భవనాన్ని పరిశీలించారు. అనంతరం రాష్ట్ర బృందం సభ్యులు మాట్లాడుతూ... మహిళా సంఘాల్లో పేదల డబ్బుకు భద్రతా కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం లోకోస్ లోకమంతా ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగానే లోగోస్ ట్రాన్సాక్షన్ (లావాదేవీలు) నమోదు కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట,వేలేరు మండలాల్లోని అన్ని గ్రామాల్లో ఈనెల 24 నుండి 31 వరకు ఎలక్ట్రానిక్ మాస్టర్ ట్రేనర్ తో ఈ బుకింగ్ కార్యక్రమాన్ని ప్రయోగాత్మకంగా చేపట్టడం జరుగుతుందని తెలిపారు. గ్రామైక్య సంఘాల సహాయకులు సెర్ప్ ఉద్యోగుల సమన్వయ సహకారంతో లోకోస్ యాప్ ట్రాన్సాక్షన్ ఎంట్రీని వేగవంతంగా పూర్తి చేయుటకు కృషి చేయాలని ఆదేశించారు. ఈ రెండు రోజుల పర్యటనలో వరంగల్ డిఆర్డిఓ కౌసల్యదేవి ఛాంబర్ లో అడిషనల్ డిఆర్డిఓ రేణుకాదేవి లతో సమావేశమై పలు అంశాలు చర్చించారు. ఈ పర్యటనలో ఆయన వెంట స్టేట్ ప్రాజెక్టు మేనేజర్లు రవీంద్రరావు కర్ణాకర్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు నీలవేణి, దయాకర్, అనిల్, ఓరుగల్లు మహా సమైక్య అధ్యక్షురాలు ఎడ్ల అరుణ హనుమకొండ వరంగల్ ఏపీఎం లు వేణు కోటి సీసీలు గోలి కొమురయ్య రమేష్ వివో ఏలు ఆకుల స్రవంతి శోభా రమా స్వప్న సరిత స్వరూప ఆయా గ్రామాల్లో ఈఎంటిలు వివో ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గణపతి నవరాత్రి ఉత్సవలను శాంతియుతంగా నిర్వహించాలి




వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య



పాలకుర్తి ఆగస్టు 31( ప్రజా జ్యోతి ) వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని శాంతి యుతంగా నిర్వహించాలని వర్ధన్నపేట ఎసిపి అంబటి నరసయ్య తెలిపారు.మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ పరిధిలో గణపతి నవరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్ష, కార్య దర్శులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీబీ అంబటి నరసయ్య మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను కమిటీ నిర్వాహకులు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శాంతి యుతంగా జరుపుకోవాలని తెలిపారు. విగ్నేశ్వర మండపాలకు అన్ని శాఖల అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ప్రజలకు ఇబ్బందులు కలిగే విధంగా నిర్వహిస్తే, గణేష్ నవరాత్రి ఉత్సవాల కమిటీపై కఠిన చర్యలు తీసుకుంటామని, సామాజిక మధ్యమాల్లో తప్పుడు పోస్టులు పెడితే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి , దేవరుప్పుల ఎస్. ఐ లు సాయి ప్రసన్న కుమార్, సృజన్ కుమార్,లింగారెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మండలంలో పర్యటించి న మాజీ ఎమ్మెల్యే రాజయ్య



లింగాల గణపురం ఆగస్టు 31 (ప్రజాజ్యోతి ): మండలంలోని కొత్తవెల్లి గ్రామంలో పర్యటించిన స్టేషన్ ఘన్పూర్ మాజీ ఎమ్మెల్యే రాజయ్య పలు కుటుంబాల పరామర్శ ఇటీవలే మరణించిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తుంగ నరసింగరావు దినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న చిత్రపటానికి నివాళులర్పించారు. గ్రామానికి చెందిన మంతెన అంజయ్య పార్థివ దేహానికి నివాళులర్పించారు వారి వెంట బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జాగిల్లపురం యాదగిరి, దిశా కమిటీ మాజీ సభ్యురాలు భాగ్యలక్ష్మి, మండల సోషల్ మీడియా కన్వీనర్ గాదపాక విష్ణు, సీనియర్ నాయకులు దాసరి రాజేష్ తుంగ స్వామి తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ నాయకుల ఆత్మీయపరామర్శ



టేకుమట్లఆగస్టు31 ప్రజాజ్యోతిన్యూస్ :కమలాపూర్ మండలంలో ని శనిగరం గ్రామానికి చెందిన ప్రజాపోలీస్ డిఎస్పి పింగిలిప్రశాంత్ రెడ్డి, ప్రముఖవ్యాపారులు ప్రవీణ్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి తండ్రి పింగిలి జగన్మోహన్ రెడ్డి ఇటీవలఅనారోగ్యంతో మృతి చెందగా, శనివారంరోజుటేకుమట్లకాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ కాంగ్రెస్ నాయకులతో కలిసిపింగిలిబ్రదర్స్ ని పరామర్శి ంచి,వారి తండ్రిమృతికిగల కారణాలనుఅడిగి తెలుసుకుని జగన్మోహ న్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు.ఆయనవెంటకాంగ్రెస్ పార్టీజిల్లానాయకులు కత్తిసంపత్ గౌడ్,పొన్నంబిక్షపతి గౌడ్.కొయ్యల చిరంజీవిగౌడ్,కోరే చంద్రమౌళి,ఉడతలపెల్లి జగన్మోహన్రావు, శ్రీనివా సరావు,మాజీ సర్పంచ్ లు పొలాల సారోత్తంరెడ్డి, నందికొండ రా ంరెడ్డి,మాజీవైస్ ఎంపిపిపోతనవెని ఐలయ్య,తదితరులు పాల్గొన్నారు.

## రెగ్యులర్ ఎంఈఓను నియమించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు ధర్నా.



హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఆగస్టు 31, ప్రజా జ్యోతి.: పరకాల మండల కేంద్రం విద్యాశాఖ అధికారి అందుబాటులో లేకపోవడంతో విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ మహేందర్ ఆధ్వర్యంలో శని వారం మండల విద్యాశాఖ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరకాల మండల ఎంఈఓ గా విధులు నిర్వర్తిస్తూ అదనంగా నాలుగు మండలాల ఇన్చార్జిగా ఉం డడంతో ఏ మండల విద్యాశాఖ కార్యాలయానికి వెళ్ళిన ఎంఈఓ అందుబాటులో లేకపోవడంతో విద్యార్థుల సమస్యలు పరిష్కరించడం చాలా ఇబ్బందిగా ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ మారిన రాష్ట్రంలో జిల్లా, మండల స్థాయిలో విద్యావ్యవస్థ గాడి తప్పి విద్యార్థుల సమస్యల పరిష్కారం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు .ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి రెగ్యులర్ మండల విద్యా శాఖ అధికారులను నియమించాలని, రాష్ట్ర విద్యాశాఖ మంత్రిని ఏ ర్పాటు చేసి విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అ న్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులు హేమంత్, సాయి తేజ, ఈశ్వర్ ,భరత్ ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ చైర్మన్ ను పరామర్శించిన నాగుర్ల.



హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఆగస్టు 31, ప్రజా జ్యోతి.: పరకాల పట్టణంలోని మాదారం పిఎస్ఎస్ చైర్మన్ నల్లేల లింగమూర్తి తండ్రి నల్లెల్ల రాజయ్య పటేల్ అనారోగ్యంతో మృతి చెందగా శనివారం వారి నివాసానికి వెళ్లి పిఎసిఎస్ చైర్మన్ లింగమూర్తి తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో నాయకులు రాకేష్, లాండే రాజు, నర్సింగరావు, పకిడే సాంబరావు, అల్లె చిరంజీవి, శ్రీనివాస్, కొమురయ్య, సంజీవయ్య, భాస్కర్, కుమార్, రాజు,నాగరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జవాబుదారీగా పనిచేసే ప్రతి అధికారి ప్రజల మన్ననలు పొందుతారు.





## అడిషనల్ అడిషనల్ కలెక్టర్ పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ ,ఎమ్మెల్యే.

భూపాలపల్లి టౌన్ ,ప్రజా జ్యోతి, ఆగస్టు 31. : జవాబుదారీగా పని చేసే ప్రతి అధికారి ప్రజల మన్ననలు పొందుతారని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, అన్ని శాఖల అధికారులు అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ఆత్మీయ పదవి విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిలుగా విచ్చేసి వెంకటేశ్వర్లు దంపతులను శాలువా, మెమెంటోతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విధుల పట్ల నిబద్ధత, అంకిత భావం కలిగిన వ్యక్తి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అని తెలిపారు. 1989 వ సంవత్సరంలో నాయబ్ తహసిల్దార్ గా ఉద్యోగ జీవితం ప్రారంభించిన వెంకటేశ్వర్లు తాను చేపట్టిన పదవులకు వన్నె తెచ్చారని అన్నారు. పలు పదోన్నతులు పొందిన ఆయన చేపట్టిన పదవులకు వన్నె తెచ్చారని అన్నారు. నేడు అదనపు కలెక్టర్ హోదాలో పదవీ విరమణ చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. జిల్లా ప్రజలకు ఎనలేని సేవలు అందించారని అన్నారు. 2018 నుండి 2023 ఆగస్టు వరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి 2023 ఆగస్టున జిల్లాకు బదిలీపై వచ్చిన ఆయన వరదలు, ప్రాజెక్టు లకు భూ సేకరణలో ప్రజలకు విశిష్ఠ సేవలు అందించారని అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా అవిరలమైన సేవలు అందించారని కొనియాడారు. పరిపాలనలో జిల్లాలో తనదైన ముద్ర వేసుకున్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పదవీ విరమణ బాధాకరమైనదని, విశేష అనుభవం కలిగిన అదనపు కలెక్టర్ నేటి తరం ఉద్యోగులకు ఆదర్శప్రాయుడని అన్నారు.శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూనియోజకవర్గ అభివృద్ధిలో అధికారుల పాత్ర ఎంతో కీలకమన్నారు. జిల్లాకు సంవత్సర కాలం క్రితం బదిలీపై వచ్చిన అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు నాటి నుండి నేటి వరకు ఎంతో అంకిత భావంతో విధులు నిర్వహించారని అన్నారు. మంచి పరిపాలనాధ్యక్షుడు రెవెన్యూ శాఖలో మంచి పట్టున్న వ్యక్తి వెంకటేశ్వర్లు పదవి విరమణ బాదాకరమైనప్పటికి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ సహజమని అన్నారు. రెవెన్యూశాఖ లో సుదీర్ఘకాలం సేవలు అందించారని ఆయన సేవలు ఎంతో అమూల్యమైన వని పేర్కొన్నారు. మంచి అధికారిని జిల్లా కోల్పోతుందని ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ ఖాజా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వంగర గ్రామంలో ఉచిత వైద్య శిబిరం..



భీమదేవరపల్లి, ఆగస్టు 31, ప్రజా జ్యోతి.: వంగర గ్రామంలో హనుమకొండ శరణ్య హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శనివారం మండలంలోని వంగర గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని మాజీ సర్పంచ్ ఆలూరి రజిత గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. హనుమకొండలోని శరణ్య హాస్పిటల్ వారి సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. వైద్య శిబిరంలో బిపి , షుగర్ , డెంగ్యూ , జ్వరం పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు ప్రశాంత్ ఎండి డిజిఓ, డాక్టర్ రాజేందర్ ఆర్థోపెడిక్, డాక్టర్ బీవీ రెడ్డి యూరాలజిస్ట్, మాజీ వార్డు సభ్యులు, గ్రామస్తులు చెప్యాల తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోండి



**:- సిఐ రామచంద్రరావు**

కాళేశ్వరం ఆగస్టు31(ప్రజాజ్యోతి) : కాళేశ్వరం లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని మహదేవపూర్ సిఐ రామచంద్రరావు అన్నారు. శనివారం కాళేశ్వరం లో వ్యాపారస్తులు, హెూటల్స్, లాడ్జ్ నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ కాళేశ్వరం యాత్ర స్థలం అని వచ్చి పోయేవారు ఎక్కువగా ఉంటారని నేరస్తులను గుర్తుపట్టడానికి ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని దాంతో నేరస్తులను దొంగతనాలు చేసే వారిని వెంటనే గుర్తించవచ్చు అని తెలిపారు. ప్రతి వ్యాపారస్తులు తమ తమ వ్యాపార సంస్థల ముందు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే నేరాలు జరిగినప్పుడు పోలీసులు నేరాలను నియంత్రించే అవకాశం ఎక్కువ ఉంటుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కాళేశ్వరం ఎస్సై చక్రపాణి తో పాటు వ్యాపారస్తులు హెూటల్ యజమానులు లాడ్జి నిర్వాహకులు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించి న మాజీ ఎమ్మెల్యే రాజయ్య



లింగాల గణపురం ఆగస్టు 31 (ప్రజాజ్యోతి ): మండలంలోని కొత్త పెల్లి గ్రామంలో పర్యటించిన స్టేషన్ ఘన్పూర్ మాజీ ఎమ్మెల్యే రాజయ్య పలు కుటుంబాల పరామర్శ ఇటీవలే మరణించిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తుంగ నరసింగరావు దినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న చిత్రపటానికి నివాళులర్పించారు. గ్రామానికి చెందిన మంతెన అంజయ్య పార్థివ దేహానికి నివాళులర్పించారు వారి వెంట బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జాగిల్లపురం యాదగిరి, దిశా కమిటీ మాజీ సభ్యురాలు భాగ్యలక్ష్మి, మండల సోషల్ మీడియా కన్వీనర్ గాదపాక విష్ణు, సీనియర్ నాయకులు దాసరి రాజేష్ తుంగ స్వామి తదితరులు పాల్గొన్నారు

## మహిళల అభివృద్ధి తోనే దేశ అభివృద్ధి సాధ్యం ఎంపీడీవో శ్రీనివాస్



రఘునాథపల్లి, ఆగస్టు 31( ప్రజా జ్యోతి ) : మహిళ కృషి పట్టుదలతో ముందుకెళ్తే జీవితంలో సాధించలేనిది ఏమి ఉండదని ప్రతి మహిళ స్వయంకృషితో పైకి ఎదగాలని ఎంపీడీవో శ్రీనివాస్ కోరారు శనివారం రఘునాథపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలపై ఆయన మాట్లాడారు... నవ భారతి మండల సమైక్య 15వ వార్షికోత్సవం పెద్ద ఎత్తున నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఏ పి ఎమ్ సారయ్య అధ్యక్షత వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్, ఎమ్ పీ ఓ వెంకటేశ్వర్లు,సీసీలు రీనావతి, ఎల్లస్వామి, జంప య్య, భాగ్యలక్ష్మి, ఉమాదేవి, సరోజన మండల సమైక్య అధ్యక్షురాలు మినుముల లక్ష్మి, యశోద, స్వర్ణలత, రేణుక, శివారెడ్డి, అంబిక ు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మున్సిపల్ కౌన్సిల్ సమీక్ష సమావేశం.



ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి .

హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఆగస్టు 31, ప్రజా జ్యోతి.: పరకాల మున్సిపాలిటీ అభివృద్ధికి అధికారులు, పాలకవర్గం ప్రత్యేక చొరవ చూపాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని స్థానిక నూతన మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ కే. నరసింహ ఆధ్వర్యంలో కౌన్సిల్ సమీక్ష సమావేశం ఏర్పాటు చేయగా స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులు , పాలకవర్గం మున్సిపాలిటీ అభివృద్ధికి బాధ్యతతో విధులు నిర్వర్తించినప్పుడు అభివృద్ధి ఏర్పడుతుందని అందుకు అధికారుల పాలకవర్గ సహకారాలు తోడ్పడాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపుతుందన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధి నిధుల నుండి స్వచ్ఛ ఆటోలను త్వరలో కొనుగోలు చేసి పట్టణ అభివృద్ధికి కృషి చేయాలి అన్నారు. పట్టణంలోని ప్రతి వార్డులో నిరంత సేవలో సిబ్బంది పని చేసే విధంగా చూడాలని అన్నారు . ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల అస్తవ్యస్తమైన డ్రైనేజీ పనులను, గుంతలమైన రోడ్ల ఏర్పాటుకు ,పరిశుభ్రతకు చొరవ చూపాలని అన్నారు. అనంతరం మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో అధికారులు ఏర్పాటు అంశాలను ఆమోదం తెలిపారు.





ఎమ్మెల్యే రేవూరి జన్మదిన వేడుకలు....స్థానిక మున్సిపల్ చైర్పర్సన్ సోదా అనిత రామకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక కౌన్సిలర్లు సెప్టెంబర్ 1న జరిగే ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ముందస్తుగా జన్మదిన వేడుకలను ఏర్పాటు చేయడంతో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి కేక్ కట్ చేశారు .ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు .అదే విధంగా స్థానిక కౌన్సిలర్లు మడికొండ సంపత్ కుమార్ ,పాలకుర్తి గోపి వారి వార్డు పరిధిలో ఉన్న పలు సమస్యలపై వినతిపత్రం అందించారు.

# సభ్యత్వ నమోదు కార్యక్రమం కర్యశాల

జనగామ జిల్లా ఆగస్టు 31(ప్రజాజ్యోతి):- ఈ రోజు నర్మెట మండల అధ్యక్షులు రంగు మురళీ మరియు మండల కన్వీనర్ సోక్కం అనిల్ ఆధ్వర్యం లో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్ యాదవ్ మరియు జిల్లా కార్యదర్శి (జిల్లా సభ్యత్వ నమోదు ఇన్చార్జి) ధరవత్ రాజు నాయక్ హాజరయ్యారు.. అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచలోనే అతి పెద్ద జాతీయ పార్టీ భారతీయ జనతా పార్టీ అన్ని పార్టీలలో నాయకులు లీడర్ లు ఉంటారు కేవలం మన బీజేపీ లో మాత్రమే కార్యకర్తనే నాయకుడు లీడర్ అని అన్నారు. 2019 లో దాదాపు 11 లక్షల మంది మన తెలంగాణ లో సభ్యత్వ నమోదు చేశారు, ఈ సారి మనం అసెంబ్లీ ఎన్నికల్లో మెజారిటీ మరియు పార్లమెంట్ ఎన్నికల్లో 8 సెట్లు గెలుచుకొని మన తెలంగాణ లో మన కేడర్ పెరిగింది మన బలం పెరిగింది అని జాతీయ పార్టీ నుండి మనం 50 లక్షల వరకు నూతన సభ్యత్వ నమోదు చేయాలని ఆదేశించారు కావున ప్రతి ఒక్కరూ తమ తమ బూతు లో 200 నూతన నమోదు చేపటల్లి అని అన్నారు. సభ్యత్వ నమోదు మనకి 3 వినలుగా ఉంది

1) 8800002024 గల నెంబర్ కి మిస్డ్ కాల్ చేస్తే వారు మనకి లింక్ పంపిస్తారు ధని ద్వారా మనం మన పేరు ఊరు అందులో ఫిల్ అప్ చేయాలి

2) నమో అప్ ద్వారా మనం సభ్యత్వ నమోదు చేసుకోవచ్చు

3) ఏవర్కి అయిన స్మార్ట్ ఫోన్లు లేనిచో వారికి తమ బూత్ అధ్యక్షులు ద్వారా ఒక ఫారం ఇస్తారు ధని ద్వారా కూడా మనం చేస్కోవచ్చు అని అన్నారు.ఈ కార్యక్రమంలోకిసాన్ మోర్చ జిల్లా కార్యదర్శి బైరాగోని ఆంజనేయులు బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి రాజా బోయిన శ్రీనివాస్ మండల ఉపాధ్యక్షులు చెవుల రాజు జహంగీర్ కార్యదర్శి సిద్దులు కుర్ర నరేష్ మహిళా మోర్చా మండల అధ్యక్షులురాలు కొంపెల్లి అశ్విని దళిత మోర్చా అధ్యక్షుడు బుచ్చల కొమురెల్లి మోహన్ భాష







మండల నాయకులు వివిధ మోర్చా అధ్యక్షులు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు

# నూతన సీఐ కి అభినందనలు




డోర్నకల్ ఆగస్టు 31 ప్రజా జ్యోతి : డోర్నకల్ మండల నూతన ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన బి రాజేష్ ను మలయ్య కుంట తండా గ్రామానికి చెం దిన సీనియర్ కాంగ్రెస్ వికలాంగుల మండల అధ్యక్షుడు తేజావత్ అఖిల్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సిఐ కి శాలువాతో సన్మానించి పూల బుకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

# వైభవంగా శ్రీ అభయ ఆంజనేయస్వామి తృతీయ వార్షికోత్సవ మహోత్సవం.



రఘునాథపల్లి, ఆగస్టు 31( ప్రజా జ్యోతి) : శ్రావణమాసం చివరి శని వారం కావడంతో రఘునాథపల్లి మండల కేంద్రంలోనిశ్రీ మహాదేవ స్వామి దేవాలయ ప్రాంగణంలో భక్తులు ప్రజలతో కిటకిట లాడిం ది.మహిళలు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అభ యాంజనేయ స్వామి విగ్రహం ఏర్పాటు చేసి మూడు సంవత్స రాలు పూర్తి కావడంతో ఆంజనేయ స్వామి విగ్రహ దాత బచ్చు భలేశ్వరి చిరంజీవి గుప్త దంపతుల నేపథ్యంలో ప్రత్యేక అభిషేకాలు పూజలు ఏర్పాటు చేశారు... ఆలయ ప్రాంగణంలో పూజారి పిండిపూలు శ్రీనివాస్ శర్మ నేపథ్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో ఆంజనేయ స్వామికి అర్చన ఏర్పాటు చేశారు. భక్తులకు తీర్థ ప్రసాదం అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వై కుమార్ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్,సీనియర్ జర్నలిస్టు చింతకింది కృష్ణమూర్తి నేత, గ్రామ ప్రముఖులు వ్యాపారవేత్తలు వేద కుమార్ గుప్తా,బచ్చు శ్రీధర్ ప్రియాంక.. బచ్చు శ్రీనివాస్ గుప్తా, బెల్దే శ్రీనివాస్ గుప్తా, గౌశంకర్ గుప్తా,లాగిశెట్టి లింగయ్య గుప్తా,పోకల పోషనాథం గుప్తా, కరుణాకర్, సంపత్, కోళ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# జనగామలో మెగా రక్తదాన శిబిరం కార్యక్రమం..




జనగామ జిల్లా ఆగస్టు 31(ప్రజాజ్యోతి):- వాసవి క్లబ్ ఆఫ్ లింగాల గణపురం లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ డైమండ్స్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1 2 వ తేదీలలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో విరివిగా ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాల్గొని రక్త దాతలుగా కండి మరియు మీకు తెలిసిన వారిని రక్త దాతలుగా చేర్పించండి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసింది పేరుపేరునా కోరుకుంటూ... ఆదివారం రోజున అవొపా బిల్డింగ్ కురుమవాడ నందు,,సోమవారం రోజున ఏకశిలా డిగ్రీ కాలేజ్ హైదరాబాద్ రోడ్డు జనగామ నందు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాము.. ఆసక్తి ఉన్నవారు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ప్రతి ఒక్కరిని కోరుచున్నాము..

మీ గోడిశాల శివరామ క్రిష్ణ..
( శివ బాలాజీ ఎలక్ట్రికల్ వెహికల్స్)

## ఉద్యోగికి పదవీ విరమణ సహజం

- నగర మేయర్ గుండు సుధారాణి
- పదవీ విరమణ పొందిన ఆర్ఓ కు సన్మానం



వరంగల్ సిటీ, ఆగస్టు31 (ప్రజాజ్యోతి) : ఉద్యోగికి పదవి విరమణ సహజమని నగర మేయర్ గుండు సుధారాణి అభిప్రాయపడ్డారు. శనివారం పదవి విరమణ పొందుతున్న రెవిన్యూ అధికారి సుదర్శన్ కు బల్దియా జే ఏ సి ఆధ్వర్యంలో కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి మేయర్ హాజరై ఆర్ ఓ దంపతులను శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సుదర్శన్ జీ డబ్ల్యూ ఎం సి లో వివిధ హోదా ల్లో సమర్థవంతంగా సేవలు అందించారని కితాబిచ్చారు. పదవికి మాత్రమే విరమణ ఉంటుందని సేవకు కాదని సామాజిక సేవలో కొనసాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ సి హెచ్ రాజేందర్ రెడ్డి, సి ఎం హెచ్ ఓ డా.రాజేష్, హెచ్ ఓ రమేష్, డిప్యూటీ కమిషనర్ లు రవీందర్, కృష్ణారెడ్డి, ప్రసన్న రాణి, జే ఏ సి అధ్యక్షులు గౌరీ శంకర్, కార్యవర్గ సభ్యులు ధర్మ రాజు, రాజరపు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలో కమలాపూర్ ఎం జె పి విద్యార్థుల విజయ ప్రభంజనం




హనుమకొండ,కమలాపూర్ ఆగస్టు 31 ( ప్రజాజ్యోతి ): హనుమ కొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని ఎం జె పి బాలుర పాఠశాల విద్యార్థులు 30వ రోజున జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలో జిల్లాలోనే ఎం జె పి బాలుర పాఠశాలకి మంచి పేరు ప్రఖ్యాతలతో పాటు షాట్ పుట్, జావలిన్ త్రో క్రీడలలో 4 గోల్డ్ మెడల్స్, 6 సిల్వర్ మెడల్స్,2 బ్రౌజ్ మెడల్స్ సాధించడం జరిగింది. మా విద్యార్థులు ఎస్ సాయిరాం, జి శివప్రసాద్, ఏ శ్రీరామ్, ఎం రాహుల్, కే రాజు, ఏ రామ్ చరణ్, సిహెచ్ సన్నీ, బి సుజన్ కాంత్, ఏ జశ్వంత్ అను విద్యార్థులు మా కళాశాల లో చదువుతోపాటు క్రీడలలో కూడా రానించి కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చినందుకు పి. కవిత రెడ్డి తో పాటు, పిడి సంతోష్ కళాశాల అధ్యాపకులు అందరూ విద్యార్థులను అభినందించడం జరిగింది. అందరు విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించాలని కోరుకుంటున్నాం.

## సబ్ రిజిస్టర్ కార్యాలయానికి సొంత భవనం నిర్మించరా..?

-మొదటిపేజీ తరువాయి

కార్యాలయానికి స్థానిక ఎంపిడిఓ కార్యాలయ ఆవరణ లో స్థలం కేటాయించి,శిలాఫలకం వేసి భూమి పూజ చేశారు. అందులో ఇప్పటికీ నిర్మాణం చేపట్టకుండా వదిలేశారు.ఇక అప్పటి నుంచి ప్రైవేట్ వ్యక్తి ఇంట్లో 2012 నుండి ఇప్పటివరకు నెలకు అధిక మొత్తంలో కార్యాలయ అద్దె చెల్లిస్తూ సబ్ రిజిస్టర్ కార్యాలయం నడుపుతున్నారు. సబ్ రిజిస్టర్ కార్యాలయం ప్రజలకు ఎంతో అసౌకర్యంగా ఉందని, పార్కింగ్ కి, రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం కేటాయించిన స్థలంలో సబ్ రిజిస్టర్ కార్యాలయం నిర్మించాలని రాష్ట్ర స్టాంప్స్ అండ్ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ప్రజలు కోరుతున్నారు. నర్సంపేట నియోజకవర్గ ప్రజల కోసం నర్సంపేట ఎమ్మెల్యే దొంతమాధవరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని కూడా ప్రభుత్వం కేటాయించిన స్థలంలో నిర్మించడానికి ముందుకు రావాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# జిల్లాలో గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ డా. సత్య శారద




వరంగల్ సిటీ, ఆగస్టు31 (ప్రజాజ్యోతి) : జిల్లాలో గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో డిసిపి రవీందర్ తో కలసి సంబంధిత శాఖల అధికారులతో మత్తు పదార్థాల నియంత్రణపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చెడు వ్యసనాలకు అలవాటు పడుతున్న యువతను గుర్తించి వారి పేరెంట్స్ సమాచారం ఇవ్వాలని, ఆ తర్వాత కౌన్సెలింగ్ ఇప్పించాలని అన్నారు. విద్యాసంస్థల సమీపంలో కిరాణా షాపుల ద్వారా గంజాయి ఇతర మత్తు పదార్థాలను విక్రయించే అనుమానస్పద ప్రాంతాలలో పటిష్ట నిఘా ఉంచి తరచూ పెట్రోలింగ్ చేయాలని డీసీపీ రవీందర్ కు సూచించారు. జిల్లాలో ఎలాంటి గంజాయి సాగు లేదని ఫారెస్ట్ రేంజ్ అధికారి వెల్లడించారు. పై అంశాలను దృష్టిలో పెట్టుకొని అనుమానస్పద ప్రాంతాల నుండి రోడ్డు మరియు రైలు మార్గాల ద్వారా దిగుమతి అయ్యే అవకాశాలు ఉన్నందున రైల్వే స్టేషన్, బస్టాండ్లలో నిఘా వేసి అప్రమత్తంగా ఉండాలని పోలీసు యంత్రాంగాన్ని ఆదేశించారు. గంజాయి స్మగ్లింగ్, గంజాయి వ్యసనానికి అలవాటు పడుతున్న యువతి యువకులు స్థితిగతులను పసిగట్టినట్టయితే టోల్ ఫ్రీ నంబర్ 8712661111 కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. ఫిర్యాదు చేసినవారి సమాచారాన్ని గోప్యత ప్రమాణాలను పాటిస్తామని అన్నారు. ఈ సమావేశంలో ఏసీపీ నర్సంపేట కిరణ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి వెంకటరమణ, అసిస్టెంట్ ఎక్సైజ్ అధికారి మురళీ, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సందీప్, డ్రగ్ కంట్రోల్ ఇన్స్పెక్టర్ అరవింద్ కుమార్ రెడ్డి, డి డబ్ల్యు ఓ హైమావతి తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ నిబంధనలు పాటిస్తూ భక్తి శ్రద్ధలతో గణేష్ నవ రాత్రులు జరుపుకోవాలి





- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

హన్మకొండ, ఆగస్ట్31(ప్రజా జ్యోతి): రాబోవు వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ట్రై సిటీ పరిధిలో ఏర్పాటు చేసే గణేష్ మండపాలను ఏర్పాటు చేయడంలో నిర్వాహకులు సన్నద్ధం అవుతుండడంతో సెంట్రల్ జోన్ పరిధిలో గణేష్ మండపాలు ఏర్పాటు చేసి నవ రాత్రులు నిర్వహించే నిర్వాహకులతో వరంగల్ పోలీస్ కమిషనర్ శనివారం కమిషనరేట్ కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముందుగా గణేష్ నవ రాత్రి నిర్వహకులు పాటించాల్సిన నిబంధనలపై పోలీస్ అధికారులు పలు సూచనలు చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ గణేష్ మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పసరిగా ముందుగా పోలీసుల అనుమతి పొందాల్సి ఉంటుందని. గణేష్ మండపాల నిర్వహకులు పోలీసుల ఇందుకోసం ముందుగా నిర్వహకులు తాము ఏర్పాటు చేసే గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం,నిమజ్జనం తేదీ,ప్రదేశం మొదలైన సమాచారంతో తెలంగాణ పోలీస్ శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్ సైట్ హెచ్టిటిపిఎస్:// పోలీస్ పోర్టల్.టీఎస్ పోలీస్. జిఓవి. ఇన్ ద్వారా మండపాల నిర్వహకులు పూర్తి వివరాలను నమోదు చేసుకోని రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.దరఖాస్తు చేసుకున్న అనంతరం సంబంధిత స్టేషన్ పోలీస్ అధికారులు ఆన్లైన్ ద్వారా అనుమతులు జారీ చేస్తారని తెలిపారు.గణేష్ మండపాలను ఎవరికి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి.మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో లేదా స్థల యజమానితో అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి.గణేష్ మండపాల కొరకు విద్యుత్ శాఖ వారి అనుమతితోనే కనెక్షన్ తీసుకోవాలి.షార్ట్ సర్క్యూట్ జరుగకుండా మంచి నాణ్యత గల వైరును ఉపయోగించాలి. గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు,మండపాల బాధ్యత వహించే వారి వివరాలు ,ఫోన్ నెంబర్లతో కూడిన ఫ్లెక్సీలను మండపంలో ఏర్పాటు చేయాలి. వృద్ధులు,చదువుకునే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా తక్కువ శబ్దకాలుష్యంతో స్పీకర్లను ఏర్పాటు చేసుకోవాలి.సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి. మండపాల్లో ఎట్టిపరిస్థితులోను డిజేలను ఏర్పాటు చేయరాదు. గణేష్ ప్రతిమలు ఏర్పాటు చేసే ప్రదేశంలో షెడ్ నిర్మాణంలో మంచి నాణ్యత గల షెడ్ ఏర్పాటు చేసుకోవాలి. గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలి. గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శనను దృష్టిలో వుంచుకొని మండపాలలో భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలి.గణేష్ మండపాల వద్ద ఎప్పుడైన అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్తలో భాగంగా దగ్గరలో రెండు బకెట్ల నీళ్లు,ఇసుక ఏర్పాటు చేసుకోవాలి. గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం,పేకాట అడటం,లక్కీ డ్రాలు నిర్వహించడం, అసభ్యకరమైన నృత్యాలు ఏర్పాటు,అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం,పాటలు పాడటంపై పూర్తిగా నిషేధం. విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి,పోలీసు అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు.మండపాల్లో ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు,ప్లాస్టిక్ సంచులు,వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లుయితే తక్షణమే డయల్ 100గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి. పోలీస్ కమిషనర్ నిర్వాహకులకు సూచించారు.ఈ సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, అదనపు డీసీపీ రవి, ఏ. సి. పిలు జితేందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, తిరుమల్, నందిరాం నాయక్, స్పెషల్ బ్రాంచ్, స్థానిక ఇన్స్ స్పెక్టర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వద్యోగికి పదవి విరమణ అనేది తప్పనిసరి

## -జనగామ ఆర్డీవో కొమురెల్లి

రఘునాథపల్లి, ఆగస్టు 31 (ప్రజా జ్యోతి ): రఘునాథపల్లి :ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ అనేది తప్పనిసరి అని జనగామ ఆర్డీవో కొంరెల్లి అన్నారు.రఘునాథపల్లిలో తహసీల్దార్గా విధులు నిర్వర్తించిన పురం యుగెందర్ శనివారం పదవి విరమణ పొందిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్డీవో ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ... ఉద్యోగంలో ఉన్న ప్రతి ఒక్కరికి బదిలీలు,పదవి విరమణలు సహజమని,అందుకు బాధపడకుండా ఆస్వాదించాలని అన్నారు. పదవిలో ఉన్న సమ యంలో ఉద్యోగులతో కలవిడిగా ఉంటు అంకిత భావంతో పని చేస్తే ప్రజల మన్ననలు ఎప్పుడు పొందు తారని ఆ కోవకు చెందిన వ్యక్తి తహసీల్దార్ పురం యుగేందర్ అని కొనియాడారు.తహసీల్దార్ గా రఘునాథపల్లిలో పది నెలలు మాత్రమే విధులు నిర్వర్తించిన యుగేందర్ భూ సమస్యలు పరిష్కరించడంలో తనదైన శైలిలో ఎంతో పారదర్శకతను పాటించి పేద రైతులకు భూసమస్యలు లేకుండా ప్రత్యేక చొరవ తీసుకొని న్యాయం చేసిన తహసీల్దార్ అభినందనీయుడని అన్నారు. పలువురు నాయకులు మాట్లాడుతూ భూ సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించేందుకు తహసీల్దార్ యుగేందర్ సలహాలు, సూచనలు చేసి రైతుల పక్షాన నిలిచాడని ఇలాంటి తహసీల్దార్ ఇప్పటి వరకు మా వద్ద పనిచేయ లేదన్నారు.తహసీల్దార్ పదవి విరమణ పొందడం భాధకరంగా ఉందని వారన్నారు.పదవి విరమణ పొందిన తహసీల్దార్ ఆయురారోగ్యాలతో



,సుఖ సంతో షాలతో చల్లంగా ఉండాలని ఆ దేవున్ని కోరుకుంటున్నట్లు వారు తెలిపారు.ఆనంతరం తహసీల్దార్ కు పూలమాల వేసి పుష్పగుచ్చం అందించి శాలువా తో సత్కరించి సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్,జనగామ రూరల్ సీఐ శ్రీనివాసరెడ్డి ,ఎస్సై నరేష్ యాదవ్,తాజా మాజీ ఎంపీపీ మేకల వరలక్ష్మి, మాజీ జెడ్పిటిసి మారుజోడు రాంబాబు, మాజీ సర్పంచ్ పోకల శివకుమార్, డిప్యూటీ తహసీల్దార్ విమల, ఆర్ఐలు శరత్,శ్రీనివాస్,సీనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, సర్వేయర్ మహేందర్, నాయకులు మేకల నరేందర్, గవ్వాని నాగేశ్వర్రావు, లోనే శ్రవణ్ కుమార్,చెంచు రమేష్, గొరిగె రవి,గాదె రమేష్, హుస్సెన్ నాయక్,వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు,వివిధ పార్టీల నాయకులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశం







## - ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్


వరంగల్ సిటీ, ఆగస్టు 31 (ప్రజాజ్యోతి) : బిజెపి పార్టీ వరంగల్-హన్మకొండ జిల్లాల ఆధ్వర్యంలో శనివారం వరంగల్ బిజెపి జిల్లా గంట రవికుమార్ సభాధ్యక్షతన నిర్వహించిన భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ హాజరయ్యారు. మొదటి సారిగా వరంగల్ జిల్లాకి విచ్చేసిన బండి సంజయ్ కుమార్ కు వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ఘన స్వాగతం పలికారు. అనంతరం హంటర్ రోడ్ లో డీ-కన్వేన్షన్ హాల్ భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం-2024 సన్నాహక సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ దేశ ప్రధాని ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ 2047 లక్ష్యానికి అనుగుణంగా జాతీయస్థాయి నుంచి ప్రతి రాష్ట్రం, నగరం, గ్రామం, బూత్ స్థాయి వరకు మన బీజేపీ పార్టీని మన అందరి ఐక్యతతో మరింత విస్తరింప చేయాలనే బాధ్యత మన అందరిపై ఉన్నదని తెలియజేసారు. ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీగా ఉన్న భారతీయ జనతా పార్టీని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కార్యకర్తల కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, మాజీ పార్లమెంటు సభ్యులు సీతారాం నాయక్, మాజీ శాసనసభ్యులు మార్తినేని ధర్మారావు, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ మరియు రాష్ట్ర, జిల్లా నాయకులు మరియు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరంగల్ తహసీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు



వరంగల్ సిటీ, వరంగల్ 31(ప్రజా జ్యోతి) : భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, వరంగల్ తహసీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ మహమ్మద్ ఇక్బాల్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అదే విధంగా వరంగల్ మండలంలో ముంపు ప్రాంతాలు అయినటువంటి ఏనుమాముల, శ్రీనగర్ బాలాజీ నగర్, చాకలి ఐలమ్మ నగర్, హంటర్ రోడ్ ప్రాంతంలోని సాయినగర్, ఎన్టీఆర్ నగర్ లోతట్టు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏదైనా అత్యవసర పరిస్థితిలో కలెక్టర్ వరంగల్ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 18004253424 గాని తహసీల్దార్ వరంగల్ కంట్రోల్ రూమ్ నెంబర్ 701362828, 9948225160 గాని వివరాలు తెలియపరచాలని విజ్ఞప్తి చేసారు.

# కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు



## - హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

హన్మకొండ జిల్లా ప్రతినిధి , ఆగస్ట్31 (ప్రజా జ్యోతి): భారీ వర్షాల నేపథ్యం లో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో తక్షణ స్పందన నిమిత్తం కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పి. ప్రావీణ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.భారీ వర్షాలకు సంబంధించి బాధితులు కంట్రోల్ రూమ్ లోని టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 1115 ను సంప్రదించవచ్చునని కలెక్టర్ పేర్కొన్నారు.బాధితులకు అండగా ఉండేందుకు కంట్రోల్ రూమ్ లో సిబ్బంది 24గంటల పాటు అందుబాటులో ఉంటారని కలెక్టర్ తెలిపారు.

# ప్రతి ఉద్యోగి జీవితంలో పదవి విరమణ సహజం

## - ఎన్పీడీసీఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి



హన్మకొండ, ఆగస్ట్(ప్రజా జ్యోతి): ప్రతి ఉద్యోగి జీవితంలో పదవి విరమణ సహజమని ఎన్పీడీసీఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి అన్నారు. శనివారం డివిజనల్ ఇంజనీర్ ప్రాజెక్ట్స్ తాటి పెల్లి మృత్యుంజయరావు పదవి విరమణ చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ మహోత్సవానికి ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి హాజరై మృత్యుంజయరావును శాలువా, మెమొంటోతో సత్కరించారు. ఈ సందర్భంగా వరుణ్ రెడ్డి మాట్లాడుతూ ప్రాజెక్ట్స్ విభాగంలో చాలా కాలం పని చేసి ప్రభుత్వ పథకాలు అమలు చేయడంలో మృత్యుంజయ రావు సఫలీకృతమయ్యారని అన్నారు. సంస్థకు ఎంతో సేవలందించి అందరి మన్ననలు పొందారని అన్నారు. అహర్నిశలు కష్టపడి నిబద్ధతతో పనిచేసే ఈ స్థాయికి చేరుకున్నారని కొనియాడారు. వారి బావి జీవితం సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డైరెక్టర్లు బి.అశోక్ కుమార్, టి.సదర్ లాల్, వి. తిరుపతి రెడ్డి , టి.మధుసూదన్ సి.జి.యంలు రాజుచౌహాన్, కె. ఎన్. గుప్త, రవీంద్రనాథ్ , కిషన్, తిరుమల రావు, బికం సింగ్ , సీజీవో బి. జనార్ధన్ , కంపెనీ సెక్రటరీ . కె . వెంకటేశం , జియంలు అన్నపూర్ణ , ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.